కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 25, ఆగష్టు 2025 | 16 పేజీలు





# గణేష్ ఉత్సవాల.. హడావుడి

వినాయక నవరాత్రుల వేడుకల నిర్వహణలో ఉత్సవ కమిటీలు

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

విద్యుత్తు కనెక్షన్‌కు రూ. 500 డిడి చెల్లించాలి

అనుమతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ అధికారులు

**ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో :** తెలుగు సంవత్సరంలో మొదటి పండుగ వినాయక చవితి తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వరుస పండుగలు జరుపుకుంటారు. ఏ శుభ కార్యక్రమం నిర్వహించాలన్న ముందుగా విఘ్నేశ్వరుడు పూజ నిర్వహిస్తారు. ఆ తర్వాతనే మిగతా కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా తలపెట్టిన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయాలని ఉద్దేశంతో విఘ్నేశ్వర పూజకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వినాయక చవితి పండుగకు మరో నాలుగు రోజులు మాత్రమే వ్యవధి ఉన్నది. ఈనెల 27న వినాయక చవితి పర్వదినం జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. నవరాత్రి వేడుకలను నిర్వహించేందుకు గాను ఉత్సవ కమిటీలను గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకునేందుకుగాను విగ్రహాలను గ్రామాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు.



2 లో..





2 లో..

## యూనివర్సిటీలో అధికార పార్టీ కార్యకర్తల హంగామా

డిబార్ రద్దు చేయాలంటూ పట్టు

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ పాల్పడి పట్టుబడడమే కాక, డిబార్ ను రద్దు చెయ్యాలంటూ అధికార పార్టీ కార్యకర్తలు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో చేసిన హంగామా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యూనివర్సిటీలో జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో న్యాయవిద్య రెండవ సెమిస్టర్ పరీక్షలు




## శరవేగంగా భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఆలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష



2 లో..

వేములవాడ, ప్రభాతవార్త
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అనుబంధ ఆలయం



## ఉత్సవాల హడావుడి

**(మొదటి పేజీ తరువాయి..)**

ముందుగా అనుమతులు తీసుకున్న తర్వాతే గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి. ఈ మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉత్సవ కమిటీలతో సమావేశాలను నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 500 రూపాయలు డిడి చెల్లిస్తేనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు గ్రామాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలని పదేపదే ఒకవైపు పోలీస్, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా గణేష్ మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను ముందుగా పరిశీలిస్తారు. దరఖాస్తులు చేసుకునేటప్పుడు ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాల ఎత్తు, ఏర్పాటు చేసే ప్రదేశము, నిమజ్జనం చేసే రోజు, నిమజ్జన ప్రదేశము తదితర వివరాలను దరఖాస్తులో సూచించాలి. దరఖాస్తుల అనంతరం పరిశీలించి పూర్తిస్థాయి సమాచారము సక్రమంగా ఉంది అనుకుంటే అధికారులు వెంటనే అనుమతిస్తూ క్యూఆర్ కోడ్ జారీ చేస్తారు. ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. దాదాపు విగ్రహాలను ఏర్పాటు చేయని గ్రామము ఉండదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గ్రామాలలో ఉత్సవ కమిటీల ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకునేందుకు వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలి. చేసుకున్న దరఖాస్తులు ఆధారంగానే అనుమతులు జారీ చేస్తారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలలో పోలీసుల అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీసులు చేసిన సూచనలు తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఈ మేరకు గ్రామాల్లో పోలీసులు సూచనలు చేస్తున్నారు. అన్ని మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద పూర్తి బాధ్యత నిర్వాహకులదే. ఎక్కడ వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తారో సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. నిర్ణయించిన సమయం ప్రకారం నిమజ్జనం చేయాలి. గణేష్ మండపాలను ఏర్పాటు చేసేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. మండపాల వద్ద డిజెలు ఏర్పాటు చేయవద్దు. అంతేకాకుండా మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు చేయడం తదితర కార్యక్రమాలను నిషేధిస్తూ పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సందేహాలు ఉంటే పోలీసు అధికారులకు లేదా 100 కు సమాచారం ఇవ్వాలని పోలీస్ శాఖ సూచిస్తుంది. విద్యుత్ శాఖ అధికారులు కూడా గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు పలు సూచనలు చేశారు. నియమ, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని అంటున్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ కనెక్షన్ నిమిత్తం 500 రూపాయలు డిడి చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వర్షాకాలం కావడంతో మండపాలను ఇనుప పైపులతో నిర్మించి ఇబ్బందులకు గురికా వద్దని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. గ్రామాలకు ఎత్తైన వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు విద్యుత్ లైన్లు అడ్డుగా వస్తే అధికారులకు తెలియజేసి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం నిమిత్తం ఏర్పాటు చేసే వైర్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అతుకుల వైర్లను వాడవద్దని అధికారులు పేర్కొన్నారు. మండపాలకు, విగ్రహాలకు చిన్న చిన్న లైట్లు వాడవద్దని అన్నారు. మైక్ సెట్ లు సౌండ్ బాక్సులు పెట్టే దగ్గర అనుభవజ్ఞులైన మెకానికులతో ఫిట్టింగ్ చేయించుకోవాలని విద్యుత్ ప్రమాదాలు జరిగితే విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేయాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు కోరారు. నియమ నిబంధనలు ఉల్లంఘించి ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన తర్వాత ప్రతిరోజు పూజా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతారు. పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతారు. ఈ క్రమంలోనే ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేలా ఒకవైపు పోలీస్ శాఖ, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు గాను ఉత్సవ కమిటీల సభ్యులు ప్రజల నుండి విరాళాలను సేకరిస్తున్నారు. ముఖ్యంగా వివిధ పార్టీల నాయకుల వద్దకు వెళ్లి ఉత్సవాల నిర్వహణకు చందాలు ఇవ్వాలని కోరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరిని కాదనలేక నాయకులు తోచిన విధంగా చందాలు ఇవ్వక తప్పడం లేదు. ఎవరిని కాదన్నా ఎన్నికల సమయంలో కొంతమేరకు నాయకులకు ఇబ్బంది కలిగే పరిస్థితి నెలకొంటుంది. దీంతో ఆయా పార్టీల నాయకులు విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవాల నిర్వహణకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.

## ప్రజా అవసరాలకా? విద్యుత్‌ప్రజా మరణాలకా?

## మృత్యు ఘంటికలు మోగిస్తున్న విద్యుత్ స్తంభాలు

## రోడ్డు మీదనే విద్యుత్ స్తంభాలు వేస్తున్నారు

చిగురుమామిడి, ప్రభాతవార్త:





విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, నిఘా లోపం, పట్టింపు లేని సిబ్బంది వెరసి రోడ్డు మీదనే విద్యుత్ స్తంభాలు, మినీ టవర్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు. చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో నవాబుపేట రోడ్డు వైపు నుండి హుజురాబాద్ ఎక్స్ రోడ్డు వరకు ఇష్టారాజ్యాంగా ట్రాన్స్ కో విద్యుత్ శాఖ రోడ్డుకు అతి సమీపంలో విద్యుత్ స్తంభాలు, మినీ టవర్స్ వేయడం వలన వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో విద్యుత్ స్తంభాలను ఢీ కొని సుందరగిరి గ్రామ యువకుడు మరణించిన విషయం తెలిసిందే. అయితే అక్కడ కనీస నిబంధనలు పాటించకుండా రోడ్డుకు అతి సమీపంలో వేసిన విద్యుత్ స్తంభాలే యువకుడి మరణానికి కారణం అయ్యాయి. రోడ్డు నుండి కనీసం ఎన్ని ఫీట్ల తర్వాత విద్యుత్ స్తంభాలు, మినీ టవర్స్ ఉండాలి అనే నిబంధన పాటించక పోవడం వలనే ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. స్తంభాలు ఏర్పాటు చేసే క్రమంలో పర్యవేక్షించాల్సిన ట్రాన్స్ కో అధికారులు ఏం చేస్తున్నట్లు అని సుందరగిరి గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కనీసం ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలు, మినీ టవర్స్ ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సబ్ జైలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నర్సంపేట,ఆగస్టు 24, ప్రభాతవార్త

నర్సంపేట మహిళా సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పెండ్యాల సుచరిత చావుకు కారణమైన సబ్ జైలర్ పై చట్టపరమైన చర్యలు పెండ్యాల సుచరిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఆ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన్ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య వ్యవస్థాపక సమ్మక్క ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి సబ్ జైల్లో ఖైదీల పరిరక్షణకు ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే తగిన చర్యలు తీసుకొని ఖైదీల ఆరోగ్యాన్ని ప్రతిరోజు పరీక్షించి సరైన వైద్యం అందించే దుకు గాను ప్రతి సభ్యుల్లో ప్రభుత్వ వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని నర్సంపేట సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన ఇలాంటి సం ఘటనలు మరొక్కసారి జరగకుండా జైలు శాఖ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రతి జైల్లో ఖైదీలకు ఆరోగ్యవంతమైన భోజనము నిర ంతరం వైద్య పరివేక్షణ జరగాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వ వెంటనే ప్రత్యేకమైన చర్యలు చేపట్టి రిమాండ్ ఖైదీ పెండల సుచరిత మృతికి కారకులైన సబ్ జైలు అధికారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ఆ కుటుంబానికి నష్టపరిహారం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని లేనియెడల బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

## యూనివర్సిటీలో అధికార పార్టీ కార్యకర్తల హంగామా

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతున్నాయి.ఐదు రోజుల క్రితం ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ పాల్పడుతూ పట్టుబడ్డారు.ఆ ముగ్గురిని అబ్జర్వార్ గుర్తించిడిబార్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఆ ముగ్గురిలో ఓ విద్యార్థి అధికార పార్టీ నేత కొడుకు కావడంతో వారి కార్యకర్తలు,అనుచరులు యూనివర్సిటీకి వచ్చి డిబార్ రద్దు చేయాలంటూ నానా హంగామా చేసినట్లు సమాచారం. యూనివర్సిటీ సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నం ఆలస్యంగా వెలుగు చూసింది. అధికార పార్టీ కార్యకర్తలు కావడం,మంత్రి అనుచరులుగా ముద్రపడిన వారు కావడంతో యూనివర్సిటీ అధికారులు వారిపై ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మసక బారిన యూనివర్సిటీ ప్రతిష్టను అధికార పార్టీ చక్కదిద్దుతుందని, గతంలో యూనివర్సిటీ ఏర్పాటు కూడా ప్రస్తుతం ఉన్న అధికారపార్టీ ఏర్పాటు చేసిందే కావడంతో గత కీర్తి పునరావృతం అవుతుందనుకున్న తరుణంలో అధికార పార్టీకి చెందిన నేత కొడుకు కోసం యూనివర్సిటీలో జరిగిన రభసపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.సాధారణంగా తల్లిదండ్రులు పిల్లలు బాగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలని చెప్తుంటారు..పరీక్షలో మాల్ ప్రాక్టిస్‌చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులు,ఆ విద్యార్థిని మందలించాల్సింది పోయి పైగా వెనకేసుకుస్తూ తప్పును సమర్థించడమే కాకుండా యూనివర్సిటీలో నానా రభస చేయడం ఏమిటి అని ముక్కున వేలేసుకుంటున్నారు.. యూనివర్సిటీకి చెందిన ఓ సిబ్బంది కూడా డిబార్ రద్దు చేయమని పట్టుబట్టడమే కాకుండా,డిబార్ చేసిన వారిని హెచ్చరించినట్లు విశ్వనీయ సమాచారం...

**రూల్ అందరికీ ఒక్కటే: రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్**

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో వివిధ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులందరికీ రూల్స్ ఒక్కటే..ఆరోజు పరీక్షల్లోమాల్ ప్రాక్టీస్ పాల్పడి ముగ్గురు పట్టుబడి డిబార్ అయ్యారు..అందులో ఒక్కరూ పొలిటికల్ లీడర్ కొడుకు అని తెలిసింది.కానీ నాకు ఈ డిబార్ విషయంలో ఎటువంటి ఒత్తిడి లేదు..యూనివర్సిటీ ఎవరి కోసం నియమ,నిబంధనలు మార్చదు...

## శరవేగంగా భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు

వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూలైన్లు, సిసి ఫ్లోరింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని, భక్తులకు దర్శనం కోసం చేస్తున్న పనులపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే ఆదివారం కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్‌హౌస్‌లో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు రాజన్న దర్శనం చేసుకోగా, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారిని విప్, కలెక్టర్, ఎస్పీ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర వస్తున్న నేపథ్యంలో రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాబాయి, ఆలయ అధికారులు తదితరులున్నారు. వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూలైన్లు, సిసి ఫ్లోరింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని, భక్తులకు దర్శనం కోసం చేస్తున్న పనులపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే ఆదివారం కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్‌హౌస్‌లో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు రాజన్న దర్శనం చేసుకోగా, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారిని విప్, కలెక్టర్, ఎస్పీ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర వస్తున్న నేపథ్యంలో రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాబాయి, ఆలయ అధికారులు తదితరులున్నారు.

# సీనియర్ అడ్వకేట్ సారంగపాణి గుండెపోటుతో హఠాన్మరణం

## - జమ్మికుంట, హుజురాబాద్ లో విషాదఛాయలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో గత 40 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో తన ప్రతిభను చూపి, గొప్ప న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన జమ్మికుంట పట్టణానికి చెందిన శేషాల సారంగం (66) ఆదివారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం పాలైయ్యారు. ఈ వార్త జమ్మికుంట, హుజురాబాద్ పట్టణంలో ఒక్కసారిగా దావానంలా వ్యాపించడంతో రెండు పట్టణాలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉన్నత విద్యావంతుడైన సారంగం హైద్రాబాద్, కరీంనగర్, హుజురాబాద్ న్యాయస్థానాలలో మంచి ప్రతిభ కల అడ్వకేట్ గా వందలాది కేసులను చట్టన్యాయదేవత నిబంధనలకు లోబడి ఎన్నో వాదనలు చేసి, ఎంతో మంది నిర్దోషులను, ఎంతో మంది పేదల భూములను, ఇతర ఆస్తులను కాపాడకల్గిన గొప్ప వ్యక్తిగా అడ్వకేట్ సారంగంకు ఈ ప్రాంతంలో గొప్ప పేరు ఉంది. కొంత కాలం క్రితం ప్రమాదవశాత్తు చిన్న గాయాలపాలైన సారంగం ఇంటికే పరిమితమై న్యాయవాద వృత్తిని నిరాటకంగా కొనసాగించిన సారంగపాణి ఇకలేడన్న విషయం రెండు పట్టణాలలోని ప్రజలను దుఃఖ సాగరంలో ముంచింది. జమ్మికుంట అనాటి ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థిగా ప్రస్థానం ప్రారంభించిన సారంగపాణి విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఆనాడే గెలుపొంది. తనలోని రాజకీయ ప్రతిభను చాటుకున్నాడు. ఆరోజుల్లో ప్రథమ శ్రేణి విద్యార్థిగా అటు క్రీడ రంగంలో వ్యాస, వ్యకృత్వ పోటీలలో ఆరోజులలో ఆసామాన ప్రతిభ పాతవాలను చూపిన న్యాయవాది సారంగపాణి ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. విద్యార్థి దశలోనే ఆరోజుల్లో ఇంటి తలుపులు పగులగొట్టి ఇంట్లోకి వచ్చిన దొంగలకు ఎదురుతిరిగి, వారితో ముష్టి యుద్ధం చేసి, దొంగలను తరిమివేసిన సారంగపాణిని అప్పటి ప్రభుత్వ ఆయన ధైర్య సాహసాలను గుర్తించి, ఆయనకు అవార్డు ఇచ్చింది. అనంతరం జిల్లా జైలర్ ఉద్యోగం పొందిన సారంగపాణి కొన్ని సంవత్సరాల పాటు విదులు నిర్వర్తించిన అనంతరం ప్రతిష్టాత్మకమైన పబ్లిక్ సర్వీస్ పరీక్షలకు ప్రీపేర్ కావడంతో జైలర్ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఆ సమయంలో న్యాయవిద్య అభ్యసించి, నేరుగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. చిన్ననాటి నుండి మాతృభాష తెలుగులో ఉన్నత చదువులు చదివిన సారంగపాణి అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ లో ఆనర్గలంగా మాట్లాడడం, చదవడం, రాయడం ఆయనకు ఉన్న ప్రత్యేకత. కోర్టులలో న్యాయమూర్తులు ఇంగ్లీష్ భాషలో ఆయనకు ఉన్న పట్టును పలుమార్లు ప్రశంసించారు. శనివారం సాయంత్రం వలువురు న్యాయస్థానాని ఆశ్రయించడానికి సారంగపాణి వద్దకు రాగ, వారికి అవగాహన కల్పించి, కోర్టుకు సమర్పించే సంతకాలు తీసుకుని, కేసు వేస్తానంటూ వారికి హామీ ఇచ్చి పంపించారు. ఆయన వద్దకు జూనియర్ అడ్వకేట్స్ ఆయన సూచనల కొరకు, ఆయన డ్రాఫ్టింగ్ కోసం నలుమూలాల నుండి ఆయన సలహాలు తీసుకునేవారు. అడ్వకేట్ సారంగపాణి ఆకాల మరణం పట్ల హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, సీనియర్ కాంగ్రెస్ నేతలు పొనగంటి మల్లయ్య, మొలుగూరి సదయ్యలు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

కాల్వ శ్రీరాంపూర్ – ప్రభాతవార్త:



మద్యానికి బానిసై, కుటుంబ సభ్యులతో తరచు గొడవ పడుతూ మద్యం మత్తులో పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన గంగారంలో చోటుచేసు కుంది చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన రేకుల నవీన్ అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ గా కూలి పనికి వెళ్తూ జీవణం కొనసాగిస్తున్నడు, అందులో భాగంగా మద్యానికి బానిసై తరచు కుటుంబ సభ్యులతో గొడవ పెట్టుకునే వాడని, శనివారం రోజున మద్యం తాగి వచ్చిన, శ్రీనివాస్ ను భార్య అయిన సుజాత మద్యం తాగుడు మానవ అని అడిగినందుకు, కుటుంబ సభ్యులతో గొడవపడి, మద్యం మత్తులో పురుగుల మందు సేవించగా గమించిన కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స కొరకు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజీఎమ్ హాస్పటల్ కు తరలించి చికిత్స కొనసాగిస్తుండగా, ఆదివారం రోజు మరణించినట్లు మృతుని తల్లి సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## 108 అత్యవసర అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు

జగిత్యాల ప్రభాత వార్త:




రాష్ట్రంలో ఈఎంఆర్ఐగ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 108 అత్యవసర అంబులెన్స్ వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన బిఎస్సి బిజడ్ సి, ఏఎన్ఎం, జిఎన్ఎం, నర్సింగ్, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ఉత్తీర్ణులై వయస్సు 35 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు ఈ నెల 26 న జిల్లా కేంద్రంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్స్ విజయపురి కాలనీలో సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జత జిరాక్సు కాపీలతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూ కు హాజరు కావాలని 108 అత్యవసర అంబులెన్స్ సేవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9052181743, 9154248645 నంబర్ లకు సంప్రదించగలరు.

## దస్తావేజు లేకరి సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



నర్సంపేట దస్తావేజు లేకరి సంఘం నూతన అధ్యక్షుడిగా కాట శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. పట్టణంలో దస్తావేజు లేకరి సంఘం ఎన్నిక జరుగగా అందులో భాగంగా గౌరవ అధ్యక్షుడుగా చందావత్ తిరుపతి నాయక్, అధ్యక్షుడుగా కాట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా ఆరెల్లి వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దండెం రాజు, కార్యదర్శిగా రుద్ర రాజేష్, కోశాధికారిగా నన్న నరేష్, కార్యవర్గ సభ్యులుగా రంపిస ప్రవీణ్, అంగోతు ఈరు, మండల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, బొమ్మగాని సదానందములు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేసి సంఘాన్ని సన్మార్గంలో నడిపించి కాపాడుకొంటము అని అన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేకరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి

### -తిరుపతి మృతితో గ్రామంలో విషాద ఛాయలు

ఎండపల్లి–ప్రభాతవార్త:



గుండెపోటుతో వ్యక్తి హఠాన్మరణం చెందిన ఘటన ఆదివారం మండలంలోని గుల్లకోట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం మేరకు వనం తిరుపతి(44) వృత్తిరీత్యా కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు, అందులో భాగంగానే ఆదివారం గ్రామంలో కూలి పనికి వెళ్లిన క్రమంలో పని చేస్తునే హఠాత్తుగా కుప్ప కూలిపోయాడని, కుటుంబ సభ్యులు తెలి పారు. కాగా మృతునికి భార్య పోసవ్వ ఒక కుమారుడు కుమార్తె ఉన్నారని, గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే తిరుపతి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతి కుటుంబానికి ప్రభుత్వం అన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కోరారు.

## నర్సంపేటలో బాయర్ కంపెనీ నూతన ఉత్పాదన బికోటా ఆవిష్కరణ

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

నర్సంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఆదివారం బాయర్ కంపెనీ ఆధ్వర్యంలో నూతన ఉత్పాదన బికోటాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బికోటా గుళికల మందును వరి పొలంలో నాటు వేసిన 15–25 రోజుల మధ్యలో వాడుకోవాలని, దీని వాడకంతో వరి పంటను మోగి పురుగు మరియు ఉల్లికోడు (రాగి గొట్టం) నుండి సమర్థవంతంగా రక్షించుకోవచ్చని తెలిపారు. ఫలితంగా పంటలో అధిక పిలకలు పెరిగి, పచ్చగా వృద్ధి చెంది, రైతులకు ఎక్కువ దిగుబడి అందిస్తుంది అని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 30 గ్రామాల నుండి 800 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాయర్ కంపెనీ ప్రతినిధులు హితేష్ శర్మ, శ్రవణ్ కుమార్, అశోక్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సతీష్, డిస్ట్రిబ్యూటర్ నాగుర్ల వెంకన్న, నరేంద్ర కుమార్ మరియు నర్సంపేట డీలర్లు పాల్గొన్నారు.

## సబ్ జైలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -బహుజన రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

నర్సంపేట మహిళా సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పెండ్యాల సుచరిత చావుకు కారణమైన సబ్ జైలర్ పై చట్టపరమైన చర్యలు పెండ్యాల సుచరిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఆ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన్ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య వ్యవస్థాపక సముక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి సబ్ జైల్లో ఖైదీల పరిరక్షణకు ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే తగిన చర్యలు తీసుకొని ఖైదీల ఆరోగ్యాన్ని ప్రతిరోజు పరీక్షించి సరైన వైద్యం అందించేందుకు గాను ప్రతి సభ్యుల్లో ప్రభుత్వ వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని నర్సంపేట సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన ఇలాంటి సంఘటనలు మరొక్కసారి జరగకుండా జైలు శాఖ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రతి జైల్లో ఖైదీలకు ఆరోగ్యవంతమైన భోజనము నిరంతరం వైద్య పరివేక్షణ జరగాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వ వెంటనే ప్రత్యేకమైన చర్యలు చేపట్టి రిమాండ్ ఖైదీ పెండల సుచరిత మృతికి కారకులైన సబ్ జైలు అధికారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ఆ కుటుంబానికి నష్టపరిహారం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని లేనియెడల బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

## రైలు నుండి పడి వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లిబిజిగిరి రైల్వే స్టేషన్లో మధ్య గొల్లపల్లి రైల్వే గేట్ కి సమీపంలో ఏదో రైలు పైనుండి రైలు పట్టాల పక్కన సిమెంట్ కాలువలు పడడంతో తీవ్ర గాయాలు అయి చనిపోయాడని ఇతనిది ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సుల్తాన్పూర్ జిల్లా సజ్వాన్ హరినాథ్ పూర్ గ్రామస్తుడైన రామ్ అనుజ్ యాదవ్(29) శనివారం కంటే ముందు రోజున ఏదో రైలు బండి లో ఇటర్సీ నుండి బెంగుళూరు కి ప్రయాణం చేయుచు బహుశా ప్రమాదవశత్తు అట్టి ట్రైన్ నుండి పడిపోయి రైలు పట్టాల పక్కన ఉన్న సిమెంట్ కాలువలో పడిపోయి శరీరం కుళ్ళిపోయి చనిపోయాడని మృతుని వద్దగల ఆధార్ కార్డు ప్రకారంగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి శవాన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రామగుండం మార్చురి కి తరలించి భద్రపరిచి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు

## .మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పొడి శెట్టి పైడిరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించడంతోపాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పాపయ్య పేట గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన భూక్య జామ్లు అనే వ్యక్తి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు అన్నారు. దీంతో మనస్థాపానికి గురై శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మ అత్యాయత్నానికి పాల్పడుతున్నారు. వెంటనే చికిత్స నిమిత్తం ద్విచక్ర వాహనంపై నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడన్నారు.

# సిపిఐ అగ్రనేత సుధాకర్ రెడ్డి మృతి

## ప్రజా వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** సిపిఐ అగ్ర నాయకులు, సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రముఖ పార్లమెంటేరియన్ నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రధానికానికి భారత కమ్యూనిస్టు పార్టీకి వామపక్ష ఉద్యమాలకు తీరంలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం అన్నారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలోని ఆదివారం రోజున సి ప్రభాకర్ భవన్లో సుధాకర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో విలువలతో కూడిన రాజకీయాలు చేసి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి ఎన్నో విద్యార్థి యువజన మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన మార్గదర్శకులు సుధాకర్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడని బడుగు బలహీన వర్గాలకు తీరంలోటని, ఆయన సేవలు మరువలేనివని ఆయన పార్థివ దేహాన్ని ఖననం చేయకుండా గాంధీభవన్లోని డాక్టర్ల విద్య కొరకు ఉపయోగ ఇంచుటకు



అప్పగించడం గొప్ప మనసున్న కుటుంబమన్నారు. నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా గెలిచి లోకసభలో ప్రజల కార్మిక రైతుల సమస్యలపై తమ వాని వినిపించాలని అంత గొప్పది మేధావిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు సుతారి రాములు, ఎండి ముక్రం, మొహమ్మద్ మోలానా, సిపిఎం నేతలు తిరుపతి నాయక్, కొంచెం శంకర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రజాపంతా జిల్లా నేతలు చింత భూమేశ్వర్, ప్రొఫెసర్ తుల రాజేందర్, సిపిఐ పట్టణ నేతలు చెన్న శ్రీనివాస్, చింత కింది గణేష్, మహమ్మద్ అలీ, సాంబార్ మహేష్, తోకల రాజలింగం, మునుగొండ గంగాధర్, సింగం శ్రీహరి, సి. ప్రభాకర్ గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య తదితరులు పాల్గొన్నారు




# శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలు

భీమారం, ప్రభాతవార్త :



మండలంలోని రంగాపూర్ గ్రామంలో సత్య సాయి శత జయంతి సందర్భంగా గ్రామోత్సవా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటలు, మ్యూజిక్ చెర్, పల్లకి సేవ,నగర సంకీర్తన నారాయణ సేవా వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వెల్వేశ్వరు సత్య సాయి చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ ఎన్.లక్ష్మణ్ గౌడ్ చిద్రాల వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ ఒడ్డినేని హరిచరన్ రావు, రిటైర్డ్ ఫారెస్ట్ ఒద్దినేని పురుషోత్తమ రావు, భీమారం మాజీ సర్పంచ్ రఘు, కొండాపూర్ శ్రీ సత్య సాయి భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మం గారి దేవాలయం వద్ద బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వడ్డేపల్లి శ్రీనివాసన్సమక్షంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అరవింద్ జన్మదిన సందర్భంగా ముందస్తుగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా" యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డా" చెట్నేని రఘు, ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, కోరుట్ల పట్టణ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, జిల్లా నాయకులు కస్తూరి లక్ష్మీ ్ర నారాయణ, సుధవేణి మహేష్, చిరుమల ధనంజయ్, జయశ్రీ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్,జక్కుల జగదీశ్వర్, తునికి భాస్కర్ ఇందురి తిరుమల వాసు,కంతం ఉదయ్, గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, ఎలల నారాయణ రెడ్డి, బెక్కం అశోక్, బీజేవైఎం సాడిగే మహేష్, కలాల సాయి, మేకల గణేష్, నల్ల రాజ్ కుమార్, గంధ్ర వెంకటేష్, పిట్టల హేమలత దమ్మ సంతోష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తైక్వాండో ప్లేయర్స్ కి కలర్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధాన ఉత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్డు లోని స్థానిక పెద్దమ్మ టెంపుల్ వద్ద ఆదివారం రోజున మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల అకాడమీ ప్లేయర్స్ కి తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టులో దాదాపు 40 మంది తైక్వాండో ప్లేయర్స్ పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి వారి వారి స్థాయిని బట్టి బెల్టులు, సర్టిఫికెట్లు సాధించడం జరిగింది. ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ , జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ గందే సంతోష్ కుమార్ ప్లేయర్స్ని ఎగ్జామినేషన్ చేసి బెల్టులు, సర్టిఫికెట్లను అందించారని మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ నావనంది రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు జి మణిదీప్ ,ఎస్ మహేష్ , పి అమిత్యా లు పాల్గొన్నారు.

# సీఐ సురేష్ బాబుకు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు ను ఆదివారం ఘనంగా సన్మానించారు. గత రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాన్ని ముగించుకొని కోరుట్ల కు తిరిగి వస్తున్న సమయంలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబా నికి ప్రమాదం జరిగింది. వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదా నికి గురి అయిన ఆ కుటుంబ సభ్యులను తన వాహనంలో ఎక్కించుకొని, కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేయించారు. మానవత్వాన్ని చాటిన సీఐ సురేష్ బాబును ఈ సందర్భంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళి, అంబేద్కర్ సంఘ నాయకులు గోరుమంతల సత్తయ్య, సామల వేణుగోపాల్, బలిజ సంతోష్ కుమార్, చిన్న రాజం తదితరులు ఉన్నారు.

# పలువురికి సన్మానాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల భారతీయ సంఘం ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా నియమితులైన పట్టణానికి చెందిన ఆకుల మల్లికార్జున్ ను, జాతీయ ఖో ఖో క్రీడా కారుడు నవీన్ ను ఘనంగా సన్మానించారు. పట్టణా నికి చెందిన వారు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, లుక్క విరాజ్, ప్రధాన కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కల్ దేవి గోపాల్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం, సాంస్కృ తిక కార్యదర్శి పిట్ట మధు,సలహాదారులు ఎంబేరి అమర్ నాథ్, మామి డాల మహదేవ్, ఏంబేరి రంజిత్, పిట్ట వెంకటేష్,వాసం నవీన్, సిరి పురం ప్రతీప్, ఎంబేరి రవీందర్, నల్ల రాజు, ఏంబేరి ఆకాష్, పాల్గొన్నారు.

# పిహెచ్‌డి పట్టా పొందిన ఇరువురిని సన్మానించిన జమ్మికుంట పోపా

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో పిహెచ్‌డి పట్టా పొందిన ఇరువురిని జమ్మికుంట, ఇల్లందకుంట పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సంఘ బాధ్యులు ఘనంగా సన్మానించారు. జమ్మికుంటలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ కూతురు డాక్టర్ శిల్ప చిటికెన పిహెచ్‌డి మెడిసిన్ ఫిజియాలజీ లో స్టడీ ఆఫ్ రిలేషన్ షిప్ బిట్వీన్ థైరాయిడ్ హార్మోన్స్ అండ్ గ్లూకోస్ హోమియోస్టాసిస్ అమాంగ్ పోస్ట్ మేనోపాసెల్ డయాబెటిక్ ఉమెన్ అనే విషయంపై పిహెచ్‌డి బ్లేడే యూనివర్సిటీ విజయపూర్ కర్ణాటక స్టేట్ నుండి పట్టా స్వీకరించడం జరిగింది. ప్రస్తుతం డాక్టర్ శిల్పా చిటికెన ప్రభుత్వ మెడికల్ కాలేజ్ జగిత్యాల యందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం చేయుచున్నారు. డాక్టర్ సంయుక్త పెంట భర్త చిటికెన శ్రీధర్ బిజిగిరి షరీఫ్, పిహెచ్‌డి ని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో రెన్యువబుల్ ఎనర్జీ సోర్సెస్ యందు పిహెచ్‌డి పట్టా జేఎన్టీయూ యూనివర్సిటీ, హైదరాబాద్ నుండి స్వీకరించడం జరిగినది. ప్రస్తుతం డాక్టర్ సంయుక్త పెంట కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా హైదరాబాద్ లో పనిచేయు చున్నారు. డాక్టర్ శిల్ప చిటికెన డాక్టర్ సంయుక్త పెంట లను జమ్మికుంట పట్టణంలో జమ్మికుంట పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పోపా అధ్యక్షులు బండి ప్రభాకర్, ఇల్లందకుంట పోపా అధ్యక్షులు చిటికెన వేణు, శ్రీరాంపూర్ మండల విద్యాధికారి ఎస్. మహేష్, లక్ష్మీకాంతం, మేఘ రవీందర్, బైరి ప్రకాష్, శిల్ప భాస్కర్, సాదుల మనోహర్, డాక్టర్ జగదీశ్వర్, చిటికెన ప్రభాకర్, చిటికెన మురళి కృష్ణ, చిటికెన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి..

**నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 24** నిడమనూరు మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆదివారం నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ అన్నారు. ఆయన స్టేషన్ పరిధిలోని గణేష ఉత్సవ శాంతి కమిటీ ఏర్పాటుచేసి సమావేశంలో మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన మరియు నిమజ్జనం కార్యక్రమాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన సూచనలు వివరించారు. శబ్ద కాలుష్యము కలిగించే డీజేలకు పర్మిషన్ లేదని ఎవరైనా శబ్ద కాలుష్యం కలిగించే డీజే ని పెట్టుకుంటే వారి పైన చట్టరీత్యా చట్టమైన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి గణేష్ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు

## వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో






భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్, ప్రత్యేక అధికారితో విభేదాల కారణంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని హానికర చర్యలకు పాల్పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. వివరాల ప్రకారం.. ప్రస్తుత ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యపై వ్యక్తిగత విభేదాల కారణంగా సైన్స్ టీచర్ రాజేందర్, పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఆ కుట్రలో భాగంగా, 21/220820 25 అర్థరాత్రి సమయంలో తాగునీటి ట్యాంక్ లో హానికరమైన పురుగు మందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని అన్నారు. దీని వల్ల 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, భూపాలపల్లిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యా అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. రాజేందర్ పై భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ నరేష్ కుమార్‌క్రైమ్ నెంబర్.467/2025 యూ/ఎస్ 109బిఎన్ ఎస్ అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.



# ప్యానెల్ అడ్వకేట్ గా సంగెం రవీందర్

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సంగెం రవీందర్ ను జయశంకర్ భూపాలపల్లి కోర్టులో నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరుపున కేసులను వాదించడానికి నియామకం చేయడం జరిగింది. నియామకం అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ, బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్ లో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. తన నియామకానికి సహకరించిన బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ !! అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ బల్ల మహేందర్, బార్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పగడాల ఆనందరావు, కనపర్తి కవిత, గార్లపాటి ప్రియాంక, రావుల రమేష్ ఇందారపు శివ, వేశాల అనిల్, రజినీకాంత్, లావణ్య, సంధ్య, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కృష్ణ కాలనీ పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

భూపాలపల్లి కృష్ణ కాలనీ పద్మశాలి పరపతి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. గౌరవ సలహాదారులు



ఎలగొండ రాజేంద్రప్రసాద్, తౌటం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నికల అధికారి బూర రాజేందర్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. కృష్ణ కాలనీ పరపతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎలగొ0డ రాజేంద్రప్రసాద్, అధ్యక్షులుగా భాగవత0 బిక్షపతి, ఉపాధ్యక్షులుగా సామల శ్రీనివాస్, బొద్దుల శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా అడ్డగట్ల శ్రీధర్, సహాయ కార్యదర్శిగా కుసుమ చంద్రశేఖర్, కోశాధికారిగా కుసుమ కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులుగా చిప్ప సాయిరాం, అందే మురళి, గడ్డం అశోక్ కుమార్, కందగట్ల రాజు, భీమనపల్లి రమేష్, కొండ బత్తిని మార్కండేయ, అంకం నరసయ్య, గౌరవ సలహాదారులుగా తౌటం ప్రభాకర్, గోనె భాస్కర్, కుసుమ సుధాకర్, పేరాల రవి, ప్రచార కార్యదర్శిగా భీమనాథుల సత్యనారాయణ, కుసుమ రాజయ్య న్యాయ సలహాదారులుగా సంఘం రవీందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల మరణించిన పద్మశాలి కులస్తులకు రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు.

# సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మల్లారెడ్డి నారాయణ స్పెషలిస్ట్ డాక్టర్లచే సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను నిర్వహించడం జరిగినది అని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. సి అండ్ ఎండి బలరాం ఆదేశం మేరకు, డైరెక్టర్, పా గౌతం పోట్రూ సలహా మేరకు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ గారి సూచన మేరకు భూపాలపల్లి ఏరియా జీఎం ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 450 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరైన మెడిసిన్ లు మరియు ఆరోగ్యం పట్ల , ఆహారం తీసుకోవలసిన విధానం పట్ల, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ చెకప్ క్యాప్ ను ఏర్పాటు చేసినందుకు, ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి వైద్య సేవలు ఇంకా సింగరేణి యాజమాన్యం సింగరేణి కుటుంబాలకు అందించాలని, వరంగల్ హైదరాబాద్ కు వెళ్లాలంటే మాకు చాలా వ్యయ, ప్రయాసలు అవుతున్నాయని, కనుక ఇంకా కొన్ని విభాగాల స్పెషలిస్ట్, డాక్టర్లను వైద్య సేవలు, అందించుటకు కృషి చేయాలని ఉద్యోగులు, జిఎం కు తెలియజేశారు . జిఎం సానుకూలంగా స్పందించి తదుపరి నిర్వహించే క్యాంపులో ఇంకా కొంతమంది నిపుణుల డాక్టర్లచే నిర్వహిస్తామని, ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, సీఎంఓఏఐ భూపాలపల్లి అధ్యక్షులు నజీర్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేందర్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధిరాలు శ్రీమతి శేషారత్నం, ఇంచార్జ్ తిదిలీవీ, డాక్టర్ గోపి కృష్ణ, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, డాక్టర్ పి ఎస్. గౌతమ్ (కార్డియాలజిస్ట్,) డాక్టర్ ఉజ్వల్ గాజుల( గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్,) డాక్టర్ ఏ జగదీష్ (న్యూరాలజిస్ట్,) డాక్టర్ కే .శేషు మోహన్ (యూరాలజిస్ట్,) మరియు ఏరియా ఉన్నతాధికారులు, ఏరియా హాస్పిటల్ లోని డాక్టర్లు, మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సురవరంకు నివాళులు

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం సిపిఐ, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కొనియాడారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో సురవరం మృతికి సంతాపంగా సిపిఐ నాయకులు సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు నివాళులు అర్పించారు. అనంతరంరాజ్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీలో అంచలంచలుగా ఎదిగి అజాతశత్రువుగా పేరుగాంచిన గొప్ప నాయకుడని కొనియాడారు. 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి 1960 వచ్చేసరికి ఎఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా ఎదిగి 1966 లో ప్రతి సంఘ జాతీయ కార్యదర్శిగా పనిచేశారని 1972లో అఖిల భారత యువజన సంఘం జాతీయ కార్యదర్శిగా పనిచేశారని వారు గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని వివరించారు. రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని తెలిపారు. వక్తగా మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా ఎదిగిన నేత అని తెలిపారు. 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కృషి చేసి ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొని అనేక కమిటీలలో బాధ్యతలు నిర్వహించిన గొప్ప మేధావి అని కొనియాడారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డికి నిజమైన నివాళిలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు క్యాథరాజ్ సతీష్, కొరిమి సుగుణ, మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా నూకల చంద్రమోళి, జి శ్రీనివాస్, తాళ్ల పోషం, తోట రామచందర్, పాల్గొన్నారు.

# నర్సంపేట సబ్‌జైలర్ సస్పెండ్

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన మహిళా ఖైది సుచరిత ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘనటలో స్థానిక సబ్ జైలర్ లక్ష్మీశృతి సస్పెండ్ అయ్యారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నర్సంపేటకు చెందిన పెండ్యాల సుచరిత వ్యభిచారం కేసులో ఈనెల 13న హన్మకొండ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఆరెస్ట్ అయ్యి నర్సంపేట సబ్ జైలుకు పంపారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళా ఖైది సుచరితను చికిత్స కోసం పట్టణంలోని ప్రభుత్వ ఆసపత్రిలో చేర్పించగా ఈనెల 21 మృతి చెందింది. ఈ ఘటనపై దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. సుచరిత మృతికి జైలరే కారణం అంటూ ఆందోళన నిర్వహించారు. దీంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా ఖైది ఆరోగ్య పరిస్థితిని జైలర్ పట్టించుకోకపోవడం వల్లనే ఆమె మృతి చెందినట్లు తేల్చారు. విధిల్లో నిర్లక్ష్యం వహించిన జైలర్‌పై సస్పెండ్ వేటు వేశారు. వరంగల్ మహిళ జైలర్ స్రవంతిని నర్సంపేట జైలుకు ఇన్చార్జి జైలర్‌గా నియమించారు.

## మాటిచ్చిన 24గంటల్లో పనులు షురూ...ఎక్స్

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 24 ప్రభాత వార్త

గొల్లపల్లి,రైతుల వరప్రదాయని సింగ సముద్రం చెరువైనందున సదరు చెరువుకు వచ్చే కాల్వలో పూడికతీత పనులను రైతులు శ్రమధానంతో చేస్తున్న సమాచారం అందుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సత్వరం స్పందించి పెద్దమొత్తంలో ఉన్న చెట్లు, గడ్డి, ముళ్ల పొదలు తీసేందుకు ఎక్స్!కవేటర్ ఏర్పాటు చేయించాలని బీఆర్ఎస్ నాయకులను ఆదేశించిన 24 గంటల్లో పనులు ఆదివారం షురూ అయ్యాయి. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా సింగ సముద్రానికి వచ్చే కాల్వలో గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న గొల్లకేతమ్మ చెరువు నుంచి లక్షీ మ్రపూర్ వరకు కాల్వలో విఫరీతంగా ముళ్లపొదలు, తుంగ, గడ్డి పెరిగి ఉండటంతో దాన్ని తీసివేయించాలని అధికారులను కోరారు. పూడిక, తుంగ, గడ్డి, ముళ్లపొదల వల్ల కాల్వలోకి నీరు రాక వృధాగ పడిపోవడాన్ని బొప్పాపూర్ రైతులు గమనించారు. సదరు సమాచారాన్ని సైతం అధికారుల దృష్టికి తీసుకెల్లినా ఫలితం లేకుండా పోయిందని రైతులు అన్నారు. దీంతో రైతులే శ్రమధానం చేసేందుకు సిద్దపడి సుమారు 50 మంది రైతులు వృధానీటిని కాల్వలోకి మల్లించేందుకు 500 మట్టి బస్తాలను ట్రాక్టర్‌లో తీసుకెల్లి పలు చోట్ల అడ్డుగా వేసి, కాల్వలో ఉన్న గడ్డిని, తుంగను



తొలగించినప్పటికీ ఎక్స్!కవేటర్ లేనిదే సాధ్యం కాదని గుర్తించారు. అదే సమాచారాన్ని కొందరు బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ దృష్టికి తీసుకెల్లడంతో రైతు పక్షపాతిగా సత్వరం స్పందించి వెంటనే ఎక్స్!కవేటర్‌ను ఏర్పాటు చేయించి పూడికతీత పనులు మొదలు పెట్టాలని అందుకు అయ్యే ఖర్చు భరిస్తానని శనివారం హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన 24 గంటల్లో గంభీరావుపేట మండలం లక్షీ మ్రపూర్ వద్దగల కాల్వ వద్ద పూడిక తీత, ముళ్లపొదల, గడ్డి తొలగింపు పనులను ఆదివారం ప్రారంభించారు. స్పందించి రైతుల పక్షాన నిలబడ్డి కేటీఆర్‌కు రైతులు, బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్రెడ్డి, వంగ శివరాములు, మొడ్సు దేవరెడ్డి, రైతులు చల్ల కిష్టారెడ్డి, సురేశ్, వర్స బాలయ్య తదితరులు ఉన్నారు.

## రైతులకు సకాలములో యూరియా అందించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల రైతులకు యూరియాను సకాలంలో అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పలు పంటల సాగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో యూరియా కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎక్కడికక్కడ ఆందోళనకు దిగుతున్నా రోజంతా క్యూలలో నిలబడి యూరియా కోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఏప్రిల్ నుండి ఆగస్టు మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూరియా కోటాలో దాదాపు మూడు లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి అందలేదని స్వయంగా రాష్ట్ర మంత్రి పేర్కొనడం విడ్డూ రంగా ఉందన్నారు.సకాలంలో పంటలకు అవసరమయ్యే యూరియా సరఫరా చేయటంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం పట్ల రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉందన్నారు. యూరియా కొరతను యుద్ధ ప్రాతిపదికన



తొలగించటానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.యూరియా కొరతను అడ్డుపెట్టుకొని అనేక చోట్ల బ్లాక్ లో అమ్ముతున్నారన్నారు.ఇప్పటికైనా రైతుల కష్టాలు తీర్చాలని తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ సమ్మయ్య, రవీందర్, ఆశయ్య ఉన్నారు.

## బి టి ఆర్ ఫౌండేషన్ కు పురస్కారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలానికి చెందిన బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి కి అరుదైన పురస్కారం లభించింది.సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామా రెడ్డి గారి ప్రతిభ పురస్కారాలలో భాగంగా ఆదివారం లభించింది.బి టీ ఆర్ ఫౌండేషన్ ప్రజా సేవా, సహాయక కార్యక్రమాలను గుర్తించి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బెంద్రం తిరుపతి రెడ్డిని ఘనంగా సన్మానించి జిల్లా రెడ్డి సంఘం సత్కరించింది.మండలములోని నర్సక్క పేట గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి ప్రజా సేవ లక్ష ్యంగా పని చేస్తున్నారని సంఘ సభ్యులు కొనియాడారు.

## గ్రామస్తుల ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తు పనులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల, కిష్టారావు పల్లె గ్రామస్తులు ఆదివారం రోడ్డు మరమ్మత్తు చేపట్టారు.వల్లంపట్ల నుండి ఓబులా పూర్ వెళ్లే దారి పూర్తిగా పాడవటముతో గత కొద్ది రోజులుగా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.రోడ్డు గుంతల మయం కావడముతో సిరిసిల్ల డిపో బస్సులు కూడా అంతంత మాత్రం నడుస్తుండ టముతో గ్రామ యువకులు స్పందించి ట్రాక్టర్ యజమానుల సాయముతో రోడ్డు మరమ్మత్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్ యాదవ్, నేరెళ్ళ విజయ్ కొత్తపెల్లి తిరుపతి,రాజు, ఆంజనేయులు,భూమయ్య, రంజిత్,కడుదుల అంజి, ప్రమోద్,దేవరాజు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని రేపాక గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య శిభిరం నిర్వహించారు. స్థానిక రైతు సంఘం ఆవరణలో డాక్టర్ సుధాకర్ రెడ్డి చేత రోగులకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ మరియు రేపాక రైతు సంఘం సంయుక్తంగా గ్రామానికి 60 వేల రూపాయల విలువ గల బాడీ ఫ్రీజర్ అందించారు.అదేవిధంగా 20 మంది వృద్దులకు చేతి కర్రలు ఉచితంగా అందజేయడం జరిగింది.ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడానికై మందులతో పాటు ప్రతి ఒక్కరికి బట్ట సంచులు పంపిణి చేశారు.ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ మైక్రో క్యాబినెట్ సభ్యులు వెంకటరమణారెడ్డి,పుల్లూరి ప్రభాకర్, కిరణకుమార్,ఎఫ్ డబ్ల్యూ సి బి సరళ, రీజనల్ సభ్యులు సంపత్ కుమారి,రొండ్ల ప్రభాకర్ రెడ్డి,నాగశేషు,సదా శివారెడ్డి, రొండ్ల రాంరెడ్డి,రొండ్ల భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ తప్పిదంతోనే ప్రజలకు అవస్థలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గత ప్రభుత్వ తప్పిదంతోనే గంభీరావుపేట మండల ప్రజలకు తిప్పలు తప్పడం లేదని ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆరోపించారు. ఆదివారము గంభీరావుపేట గంభీరావుపేట మండల కేంద్రంలో వరద ఉధృతికి తెగిన లింగన్నపేట తాత్కాలిక రహదారిపై స్థానిక విలేకరులతో మాట్లాడారు. నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణం రెండేళ్లుగా పూర్తి కాకపోవడం, గత సంవత్సరం వేసిన తాత్కాలిక రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి ప్రవహించి కొట్టుకపోగా దాంతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. దీంతో ద్విచక్ర వాహనాలతో పాటు బస్సులు చుట్టూ తిరిగి రావలసిన పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రజా ప్రతినిధులకు బ్రిడ్జి పనులపై మాట్లాడలేని పరిస్థితి నెలకొని ఉండగా వ్యవసాయ రైతులు, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.




## 21వ వార్డులో బీజేపీ జెండా ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త



పట్టణంలోని 21వ వార్డులో బీజేపీ జెండాను పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆవిష్కరించారు. గాలి లలిత శ్రీనివాస్, సిద్ధి దేవరాజ ల ఆధ్వర్యంలో పట్టణంలోని 21వ వార్డు గణేష్ నగర్‌లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, బూత్ అధ్యక్షులు, అన్ని మోర్చాల నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒకరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 26న మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహావిష్కరహాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాత వార్త



ప్రజల ఆశాకిరణం మహాత్మ జ్యోతిబాపూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవనంలో ఆదివారం రోజున పర్ష హన్మాండ్లు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ ఈనెల 26 న మంగళవారం రోజున ఉన్నదని బీసీ సంక్షేమ సంఘం నాయకులు, శ్రేణులు ,బీసీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహావిష్కరణలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు పాల్గొంటారని హన్మాండ్లు తెలిపారు.

## సి.సి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల ములో ని వంతడుపుల గ్రామములో బిజెపి నాయకులు సిసి రోడ్డు నిర్మాణం కోసం ఆదివారం భూమి పూజ చేశారు. కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ చొరవతో దాదాపు 5 లక్షల రూపాయల నిధులతో పనులు మొదలు పెట్టారు.అంతే కాకుండా మంచి నీటి భావి మోటారు పాడవటముతో కొత్త మోటారును బిగించారు.కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ముల భూపతి రెడ్డి,చిమ్మనగొట్టు శ్రీనివాస్, మిట్టపల్లి మధు,సామ ఎల్లారెడ్డి,సామ సంతోష్ రెడ్డి,పాశం రవీందర్ రెడ్డి, నగునూరి బాలయ్య,నల్ల శ్రీనివాస్, అశోక్,గవ్వల కనకయ్య,బండి అనిల్, అన్నాడి అంజిరెడ్డి,యాద ఆంజనేయులు,సావనపెల్లి మల్లయ్య,మడ్కడి రవి పాల్గొన్నారు.

# వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు అవగాహన సదస్సులు

## -సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభ వార్త:

వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణపిల్లల బాధ్యత,ప్రభుత్వ చట్టాలు,వృద్ధుల సంరక్షణ చట్టం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు.తమ పిల్లలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధుల కేసుల పరిష్కారంలో కృషి చేస్తున్న 36 మంది సీనియర్ సిటీజేన్స్ సంఘ ప్రతినిధులను సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్య చేసుకున్నా విచారణ జరపాలని పోలీసు అధికారులను కోరారు.వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు. స్వంత ఇంటి లో నుంచి గెంటివేయడం,వృద్ధుల వసతి గృహాలు,అనాధ శరణాలయాల్లో నెట్టి వేయడం,ఆస్తులను బలవంతంగా పిల్లలు తమ పేరిట రాయించుకొని కూడా పోషించక పోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణకు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో జిల్లా,డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వృద్ధుల ఆత్మహత్యల నివారణకు జిల్లా,డివిజన్ ,మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మానసిక వైద్య నిపుణుడిని నియమించాలన్నారు.



సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డుల జారీని సంక్షేమ శాఖ పునరుద్దరించాలని,వృద్ధుల కేసుల దరఖాస్తులని ఆన్ లైన్లో సమర్పించాలని ఇటీవల సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి తెల్ల కాగితం పై దరఖాస్తులు గతం లో వలె అధికారులు స్వీకరించాలని తమ అసోసియేషన్ తరపున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు.ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్య నారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ ,,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,, యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమా చారి , మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,కరుణ,విజయలక్ష్మి త తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారిని కలిసిన ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు

### -ప్రమోషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్, అడాక్విసి గురించి వాకబు చేసిన నేతలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా విద్యాధికారి కె ,రాము తో ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ జేఏసీ ప్రతినిధులు నునావత్ రాజు,నకుమల్ల నర్సయ్య, దుమాల శంకర్ బాబు లు ఉపాధ్యాయుల ప్రమోషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు అడాక్విసీ గురించి చాలా సందేహాలను అడగడం జరిగింది.జిల్లా విద్యాధికారి చాలా ఓపికతో స్పష్టంగా వివరించి,ప్రమోషన్ లో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా చూస్తామని,ఎలాంటి మీకు సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకు రావాలని కోరారు.ప్రమోషన్ లు పారదర్శకంగా జరిగేటట్లు చూడాలని కోరడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు నునావత్ రాజు, నకుమల్ల నర్సయ్య, దుమాల శంకర్ బాబు మరియు మురళీ,రాజేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు మాస్టారుకు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కుంగ్ ఫ్ మాస్టారు వెంకటేశ్వర్లుకు వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం సన్మానించారు.వాకర్స్ అసోసి యేషన్ అధ్య క్షులు నేరెళ్ల వెంకన్న, వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోని భీమన్న గుడి వద్ద జరిగిన కార్యక్రమంలో మాస్టర్ వెంకటే శ్వర్లును బెస్ట్ కుంగ్ ఫ్ మాస్టర్ 2025 మెమంటో తో సత్కరించారు.

## పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ భాద్రపద మాసం శుక్ల పక్షం, పాడ్యమి సందర్భంగా పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, ధర్మకర్త భారతాల రాజసాగర్, చెన్నూరి శ్రీధర్,నాగేశ్వర్, సత్యనారాయణ,రాజేష్, కృష్ణవేణి, రాజు, సాయి కృష్ణ, సత్య నారాయణ,అర్చకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన

### -బీర్ పూర్ మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి

బీర్పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో కండ్లపెల్లి గ్రామంలో రైతులకు శనివారం రోజున నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించినట్టు మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు యూరియా వాడకం గురించి సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40 శాతం ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుంచి 85 శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని ఏఓ ప్రదీప్ రెడ్డి ఏఈఓ వినోద్ తెలిపారు. వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకోవడానికి పాటించాల్సిన పద్ధతులు ఫెర్టిలైజర్స్ వాడే విధానం గురించి అతి మోతాదులో వాడితే కలిగే నష్టాల గురించి తగు సూచనలు చేశారు.



# జగిత్యాల వార్త

## సుధాకర్ రెడ్డి మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటు

### -మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల-ప్రభాతవార్త:



మాజీ ఎంపీ, సీపీఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూయడం బాధాకరమైన విషయం. ఆయన మృతి దేశ రాజకీయాల్లోనే కాకుండా ప్రజా ఉద్యమాలలో కూడా తీరని లోటు కలిగించిందన్నారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , హిమాయత్‌నగర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయానికి వెళ్లి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. పుష్పగుచ్ఛం ఉంచి ఆయనకు గౌరవప్రదంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి జీవితాంతం ప్రజల సమస్యల పరిష్కారం కోసం, కార్మిక, రైతు, పేదల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావులు. ఆయన మరణం ఎడమపక్ష ఉద్యమాలకు, రాష్ట్రానికి, దేశానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని అన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



కేంద్రంలోని ధరూర్ క్యాంపు శ్రీ కోదండ రామాలయంలో గత పది రోజులుగా ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవం ఎంతో ఘనంగా జరిగింది. గాయత్రి పరివార్ నిర్వా



హకులు శ్రీ వేముల రాంరెడ్డి భగవద్గీత శ్లోకాలను వాటి తాత్పర్యాలను హృదయాలకు హత్తుకునేలా చెబుతున్న తీరు శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. భగవద్గీత శిక్షణ తరగతుల తో పాటు రామ్ రెడ్డి గారు మరెన్నో విషయాలను ఈ శిక్షణ తరగతులలో కళ్లకు కట్టినట్టు వివరించారు. ఈనాటి కార్యక్రమంలో ఆచార్యులు వేముల రాంరెడ్డి 17వ అధ్యాయం లోని శ్రద్ధా త్రయ విభాగం గురించి చెబుతుంటే, రోతలు మంత్ర ముగ్ధులయి వినడం కనిపించింది. ఈ నాటి కార్య క్రమం లో వూట్కూరి మాధవ రెడ్డి, బోయినపల్లి భరతే శ్వరరావు, ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి, కొండపల్లి హరిప్రియ, ఓరుగొండ సునీల, ఏడ పెల్లి దేవారెడ్డి,తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వామ పక్ష భావ జాలం పెంపొందించేందుకు కృషి చేసిన మహనీయులు సురవరం

**ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**సిపిఐ నేత సురవరంకు ఘన నివాళులు అర్పించిన ఎఐటియుసి నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
దేశరాజకీయాల్లో వామపక్ష భావజాలం పెంపొందించేందుకు కృషి చేసిన మహనీయులు సురవరం సుధాకర్ రెడ్డి అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సిపిఐ



జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మరణించగా, ఆయన భౌతిక కాయాన్ని హైదరాబాద్‌లోని ముగ్దూం భవన్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు సందర్శించి, పూల మాలలు వేసినివాళి అర్పించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ ఆయన మరణం సిపిఐకి, ప్రజలకు, కార్మిక వర్గానికి తీరని లోటని, దేశానికి ఎంతో సేవ చేశారని ఆయన పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఎఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి కె.సారయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్, పీసీసీ చీఫ్

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ను కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఆదివారం పరామర్శించారు.ఐదు రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. కరీంనగర్ లోని వాల్మీకి నగర్ లో గల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించనున్న జనహిత కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, రాష్ట్ర రవాణా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, గనులు, కార్మిక శాఖ మంత్రి



గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్,మెన్నేని రోహిత్ రావు తోపాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే సత్యనారాయణను పరామర్శించిన వారి లో ఉన్నారు. అంతకు ముందు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌రాజ్ ఠాగూర్,హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు తదితరులు కూడా పరామర్శించారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : సిపి గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. త్వరలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆదివారం ఈ ప్రకటన విడుదల చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడడం తీవ్రమైన నేరమని,ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని ఆయన అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లపై చేసే వేధింపులు, అసభ్యకర కార్యకలాపాలు చట్ట ప్రకారం శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. అటువంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులను విద్యాసంస్థల నుండి తొలగించడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**విద్యాసంస్థల యాజమాన్యానికి సూచనలు:**
ర్యాగింగ్ నియంత్రణ కోసం విద్యాసంస్థల యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, కొత్తగా వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.అంతేకాకుండా, ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు,సెమినార్లను నిరంతరం నిర్వహించాలని,విద్యార్థుల ఫిర్యాదుల కోసం24 గంటల హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**విద్యార్థులకు విజ్ఞప్తి:**
సహ విద్యార్థుల పట్ల ఎటువంటి వేధింపులకు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ర్యాగింగ్ విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు.ర్యాగింగ్ సమాచారం అందించడానికి డయల్ 100 లేదా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8712670744, 8712670745కు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కమిషనర్ తెలిపారు. అందరి సహకారంతో ర్యాగింగ్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వరంగల్‌లో సంఘీభావ సభకు అనుమతివ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధం

**ప్రజా సంఘాల నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం**

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద నిరసన**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
వరంగల్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక సభకు అనుమతి ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ అన్నారు. బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో సభ లేదని నిర్వాహకులు ప్రకటించాక కూడా శనివారం అర్ధరాత్రి నుండి



ఆదివారం ఉదయం వరకు అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని అన్నారు.ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావవేదిక జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్నలి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పాలనలో సభలు, సమావేశాలుపెట్టుకొనే స్వేచ్ఛ లేకుండా చేయడం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన వక్తగా ఉన్న కూడా సభకు అనుమతి నిరాకరించడం సిగ్గు చేటని అన్నారు. నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని అన్నారు. మోడీ, అమిత్ షాల మెప్పు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నట్టుగా ఉన్నదని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంఘాలపై,ఉద్యమాలపై తమ వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని కోరారు. ప్రజాస్వా మ్యం, రాజ్యాంగానికి కట్టుబడి ఉంటే ఈ సభకు అనుమతి ఇచ్చి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకులు నారా వినోద్,శంకర్,తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా నాయకులు గుమ్మడి కొమురయ్య,పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎరుకల రాజన్న,రైతుకూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం,ఎఐఎఫ్‌టియు రాష్ట్రవర్కింగ్‌ప్రెసిడెంట్ రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## వ్యక్తిని కాపాడిన లేక్ పోలీసులు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని శనివారం అర్ధరాత్రి లేక్ పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడారు. సిద్దిపేట జిల్లా, కోహెడ మండలం, ఎన్.టి.ఆర్. కాలనీకి చెందిన వేల్పుల సంపత్ (39) ప్రస్తుతం కట్టరాంపూర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతను సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడానికి డ్యామ్ వద్దకు వచ్చాడు. ఈ విషయాన్ని గమనించిన లేక్ ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాస్ వెంటనే అప్రమత్తమై అతన్ని ఆత్మహత్య ప్రయత్నం నుంచి విరమింపజేసి, సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం, సంపత్ ని లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తీసుకువచ్చి, అతనికి ధైర్యం చెప్పి, కౌన్సిలింగ్ ఇచ్చారు.కాగా, సంపత్ అదృశ్యంపై కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డయల్ 100 ద్వారా ఇప్పటికే ఫిర్యాదు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు.దీంతో సంపత్‌ని వన్ టౌన్ బ్లూ కోల్ట్స్ పోలీసులకు సురక్షితంగా అప్పగించగా అతన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన హోంగార్డు శ్రీనివాస్ ధైర్యసాహసాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం ఇటీవల మృతి చెందాడు. ఆదివారం కరీంనగర్ వాల్మీకి నగర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లిని మండల పరిధిలోని గంగిపల్లి గ్రామ సొసైటీ చైర్మన్ పారిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి,గ్రామమాజీ సర్పంచ్ రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ నూనె తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జెట్టి కొమురయ్య , పరశు రాములు, పరామర్శించి,రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## 26న నరేంద్ర మోడీ కానుకగా ఉచిత సైకిళ్ల పంపిణీ

**ముఖ్యఅతిథిగా రాను న్నకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి**



**మానకొండూర్, ప్రభాతవార్త:**
ఈనెల 26న దేశ ప్రధాని నరేంద్ర మోడీ కానుకగా మానకొండూరు మండలంలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లపంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కందిరాజురెడ్డి ఆదివారం తెలిపారు. మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్లో నిర్వహించే ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ రానున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేపట్టాలని కోరారు.

## జమ్మికుంటలో ఘనంగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో ఆదివారం మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని దుబ్బ మల్లన్న దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా హాజరై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణం ఆనందోత్సవాల మధ్య ఉత్సాహంగా... ఉల్లాసంగా జరుపుకున్నారు. ముఖ్యంగా చిన్నారులు చేసిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన వారికి ఆర్యవైశ్యుల ప్రముఖుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఒకచోట చేరి ఈ ఆహ్లాదకర వాతావరణం ఏర్పడటం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. అదే విధంగా ప్రస్తుత సమాజంలో సేవ కార్యక్రమాలు చేయడంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రాజేంద్ర ప్రసాద్, నర్సన్న, సురేష్ బాబు, భాస్కర్, రాజు, సతీష్, మురళి, సుధాకర్, మాధవి, శ్యామ్, రమేష్, స్వామిశెట్టి అకిలాండం తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం జమ్మికుంట నూతన కార్యవర్గ ఎన్నిక

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని లారీ ఓనర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. లారీ ఓనర్స్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా పొనగంటి మల్లయ్యను ఎన్నుకున్న అనంతరం సభ్యులు ఆయనను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను గౌరవ అధ్యక్షులు పొనగంటి మల్లయ్య ఘనంగా సన్మానించారు. జమ్మికుంట లారీ అసోసియేషన్ అధ్యక్షునిగా మారేపల్లి రామస్వామి, ఉపాధ్యక్షులుగా వజ్జపల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీగా మారేపల్లి దేవేందర్, సెక్రెటరీగా షేక్ ఫిరోజ్ పాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం సభ్యులకు సమస్యలు ఉన్నట్లయితే అందుబాటులో ఉండి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మి కుంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జిగురు సదానందం, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావుతో పాటు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో చేరిన యువకులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లి 18వ వార్డుకి చెందిన యువకులు అడిశెర్ల నాగరాజు, బోగ సురేష్ 18వ వార్డు అధ్యక్షులు అవాంచ వెంకటేష్ సమక్షంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి పార్టీలో చేరగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కాషాయ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనా, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, బిజెపి పార్టీ మాత్రమే యువత గురించి, దేశం గురించి ఆలోచన చేస్తుండటంతో నరేంద్ర మోడీ సుపరిపాలన కళ్ళారా చూస్తున్నాం కాబట్టి రేపు రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి మా వంతు కృషి చేయాలనే సంకల్పంతో బిజెపి పార్టీలో చేరుతున్నట్లు అడిశెర్ల నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, గుగ్గిల సాగర్, పర్వత శివ, పెండ్యాల వంశీకృష్ణ, ఆకుల రాహుల్, ఎండి. హుస్సేన్ తదితరులు బిజెపి పార్టీలో చేరారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

-- మిల్కూరి వాసుదేవ రెడ్డి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని సిపిఎం



కార్యాలయంలో బాసర సంపత్ రావు అధ్యక్షతన మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ యూరియా అందుబాటులో లేక రైతులు ప్రతినిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కొరతకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు. రైతులు చెప్పులను, రాళ్లను క్యూ లైన్ లలో ఉంచి సొసైటీల వద్ద జాగారం చేస్తున్న రైతన్న కన్నీటి కష్టాలు కేంద్ర ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచి అన్నదాతలకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్, బాసిర సంపత్ రావు, జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, దండిగారి సతీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణ శివారులో గణేష్ నగర్ లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిజమైన అర్హులకు కేటాయించాలని బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు అన్నారు. ఆదివారం శిశు మందిర్ లో బిజెపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అధికారుల పర్యవేక్షణలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. ప్రజాధనంతో నిర్మించినటు వంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేడు నిరుపయోగంగా ఉండి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయకుండా ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు. తక్షణమే పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. లేని పక్షంలో పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, నల్ల సుమన్, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, గంట సంపత్, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ పాల్గొన్నారు.

## పంబాల కులస్తులకు బేషరతుగా కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి...

-- కలెక్టర్ కు వినతి



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా పరిధిలోని పలు మండలాలలో పంబాల కులస్తులకు గతంలో మాదిరిగా కులధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దీనితో రెవెన్యూ అధికారులు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో తత్సారం చేస్తున్నారని, దీని మూలంగా పంబాల కులస్తులు విద్యార్థులు, ఉద్యోగులు అనేక అవకాశాలు కోల్పోతున్నారని, తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని జిల్లా వ్యాప్తంగా అర్జీలు పెట్టుకున్న పంబాల కులస్తులకు కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని తెలంగాణ పంబాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ)ను కలిసి వినతి పత్రం సమర్పించారు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు గడుస్తున్న ధృవీకరణ పత్రాలు పలు చోట్ల రాక పోవడంతో విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ సంఘటనపై తక్షణమే స్పందించిన అదనపు కలెక్టర్ ఆర్డీవో మహేశ్వర్ ను వివరణ కోరగా, సమగ్ర సమాచారం అందించారు. జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లకు సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన అవసరమైన సూచనలు తహ శీల్దార్లకు అందజేస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంబాల సంక్షేమ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేతిరాత శిక్షణ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ చేతిరాత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేతిరాత పోటీలను నిర్వహిస్తున్నందున అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ చేతిరాత యందు దిడ్డి సతీష్ అంతర్జాతీయ చేతిరాత నిపుణులు మెలకువలు, పెన్ను పట్టుకునే పద్ధతి, అక్షరం సక్రమంగా ఎలా రాయాలి, ఎలా కూర్చోవాలి, అక్షర ఒకే విధంగా ఎలా రాయాలి, సులభంగా వేగంగా ఎలా రాయాలి, మొదలగు అంశాల గురించి పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ తెలిపారు. శిక్షణ అనంతరం దిడ్డి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు 20 నిమిషాలు చక్కగా ప్రాక్టీస్ చేసినట్లయితే 21 రోజుల్లో చక్కని చేతిరాత మీ సొంతం అవుతుందని, ఆ చక్కని చేతి ద్వారా పరీక్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించుకోవచ్చని, నోట్స్ చక్కగా ప్రిపేర్ చేసుకోవచ్చు అని తెలిపారు. అలాగే చేతిరాత పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. వేణు మాధవ్, ఉపాధ్యాయులు ఎం. విజయ్ కుమార్, ఏపీఎస్ చైర్మన్ పి. సునీత, సభ్యులు బి. రజిని, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# హామీలు మరిచి యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

- సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికై దశల వారీగా ఆందోళనలు
- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి
- వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు హామీలను మరచి యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్మిక సమస్యలను గాలికి వదిలేశాయని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అన్నారు. గోదావరిఖని లోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల కనీస రోజు వారి సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదన్నారు. కొత్త హక్కులను సాధించడం మరచి ఉన్న హక్కులను కూడా తాకట్టు పెట్టే పరిస్థితి దాపురించిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు



తెలిపారు. వాస్తవ లాభాలపై 35శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపువన్నును రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయపన్నును యాజమాన్యమే చెల్లించాలన్నారు. అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలన్నారు. జ్యూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డుకు పిలిచి వారందరిని అన్ ఫిట్ డిమాండ్ చేశారు. వేలం పాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలన్నారు. సింగరేణి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కొత్త ట్రాన్స్ఫర్ పాలసీని రద్దు చేయాలని, ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. మెడికల్, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలన్నారు. 35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో టెన్త్ క్లాస్ సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లతో ఈ నెల 28న సింగరేణి వ్యాప్తంగా బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి హెచ్ఓడిలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 29న అన్ని ఏరియాల జిఎంలకు వినతులు సమర్పించనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 2న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఆందోళనలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో టిబిజికెఎస్ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఆర్జీ1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, కేంద్రనాయకులు జావిద్ పాషా, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, బ్రాంచ్ నాయకులు కోండ్ర అంజయ్య, కళాధర్ రెడ్డి, మాసాడి సాయిచరణ్, ఫిట్ సెక్రటరీలు జనగామ మల్లేష్, అడ్డగట్లగోపి, పులిపాకశంకర్, అప్సర్ పాషా, మురళీ, రామ్కుమార్ తదితరులుపాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్

బాలికలకు రెడ్ రన్ పోటీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశానుసారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సౌజన్యంతో బాలికలకు రెడ్ రన్ పోటీలను ఆదివారం నిర్వహించారు. పోటీల్లో వైశాలి, రాజాంజలి, జ్యోతి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా హెచ్ఐవి టెస్ట్ కు ముందుకు రావాలని కోరారు. వైఆర్జిటిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై చాలా ఎన్జిఓలు పనిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని, ప్రతీ ఒక్కరూ ఈ వ్యాధి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీ సంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అనేక సమాజ హిత కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాంబ శివ రావు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ శారద, శ్రీదేవి, సవిత, ఉషారాణి, విద్యార్థులున్నారు.

# మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం.. భారతదేశ వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు

కమ్యూనిస్టు యోధుడికి సిపిఐ నాయకుల ఘన నివాళి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారతదేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ, ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దూంభవన్‌లలో భౌతిక కాయాన్ని సిపిఐ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి మానస్ కుమార్, మార్కపురి సూర్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్లు సందర్శించి ఘననివాళి అర్పించారు. పఅనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలపై తన్కదెన ముద్రవేసిన గొప్ప నాయకుల సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు. అనేక భాషల మీద పట్టుతోపాటు కమ్యూనిస్టు వామపక్ష భావజాలాన్ని భారత దేశంలో విస్తరింప చేయడంతోపాటు భారతదేశ ప్రభుత్వంలో కమ్యూనిస్టుల పాత్రను కీలకంగా మలిచిన గొప్ప వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని



ఉన్నారు. అనేక భాషల్లో ఉపన్యాసం చేయగలిగిన సుధాకర్‌రెడ్డి ఉపన్యాసానికి వేలాది మంది యువత ఆకర్షితుల్కలె కమ్యూనిజం వైపు వామపక్ష భావజాలం వైపు రావడమే కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదిగిన నాయకులు ఉన్నారని వారు అన్నారు. రాబోయే కాలంలో సుధాకర్ రెడ్డి గారి ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు.

## కార్టూనిస్టు శంకు మృతి పట్ల మేజిక్ రాజా దిగ్భ్రాంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సీనియర్ కార్టూనిస్టు శంకు ఆకస్మిక మృతి పట్ల స్థానిక కళాకారులు మేజిక్ రాజా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి కళా, సాహితీ రంగాలకు తీరనిలోటన్నారు. గత నవంబర్‌లో హైదారాబాద్‌లో ఆయనతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. శంకు కేవలం కార్టూనిస్ట్ మాత్రమేగాక మంచి చిత్రకారుడు, రచయిత, డాక్యుమెంటరీ, ధారావాహికల దర్శకులు, బహుముఖ ప్రజ్ఞాశాలియని పేర్కొన్నారు. బాపు, ఆర్కే లక్ష్మణ్, శంకర్ పిళ్ళై, మారియో మిరాండా వంటి హేమాహేమీలపై డాక్యుమెంటరీలు, రావు బాలసరస్వతీ దేవి, మల్లు స్వరాజ్యం, పాలగుమ్మి విశ్వనాథం, కాపు రాజయ్య, వెంపటి చిన సత్యంలపై తెలుగు వెలుగులు, శంకరమంచి సత్యం అమరావతి కథలు, అలనాటి హాస్యరచయిత మునిమాణిక్యం నరసింహా రావు కాంతం కథలు, వంశీ వ్రాసిన మా పసలపూడి కథలు, సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత సలీం రచనల ఆధారంగా సలీం కథలు నిర్మించి, దర్శకత్వం వహించి 6 నంది అవార్డులు అందుకున్నారని పేర్కొన్నారు. ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఆర్థిక సహాయం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

అనారోగ్యంతో మృతి చెందిన ఎన్టీపీసీ ఏరియాలో నివాసముండే ఆటో డ్రైవర్ మారపల్లి సాంబయ్య కుటుంబానికి బస్తీవాసులు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. సహాయం అందించిన వారిలో దాతలు మారుముళ్ల మల్లన్న, ఈర్ల ఐలయ్య, పారనంది కుమార్, దాసరి కొమురయ్య, మొండన్న, డాక్టర్ జలిల్ పాషా, ఎస్.కుమార్, ఎండి.మున్వర్ తదితరులున్నారు.



## శాంతినికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



యైటింక్లయిన్‌కాలనీలోని శాంతికేతన్ పాఠశాలలో 2009-10లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డితో పాటు తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానాల్లో నిలిచి, శాంతినికేతన్ కీర్తిని దేశ విదేశాలలో వ్యాప్తి చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడాల శ్రీనివాస్, అర్కటి మల్లేశం, ఎస్.జగన్, అంబటి కనకయ్య, టీ.గంగారెడ్డి, బండారి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యోదయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖనిలోని విద్యోదయ పాఠశాలలో 2005-06లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక సాయిలీలా బంకెట్ హాల్‌లో ఆదివారం జరిగింది. పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆట పాటలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. అప్పుడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ గొడుగు వర్మ యాదవ్, ఎం.రాంరెడ్డి, గొడుగు రమేష్, మల్లేష్, సాజిద్, శంకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు సందీప్, పాషా, సురేందర్, రమణారెడ్డి, లతా, మానస, సాజన్ తదితరులున్నారు.

## నేడు లింగాపూర్‌లో సింగరేణి ఉచిత మెడికల్ క్యాంప్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆధ్వర్యంలో నేడు లింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 9గంటలకు ఈ వైద్య శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల్కలెన జ్వరం, దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, షుగర్, ఇతర జనరల్ పరీక్షలు చేసి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని లింగాపూర్ గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనహిత పాదయాత్ర

**సామజిక న్యాయం కోసమే జనహీత పాదయాత్ర**
**తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీయే**
**దేవుడు పేరుతో ఓట్లు అడుగుతున్న బిజెపి**
**అవినీతి లో కూరుకు పోయిన బిఆర్ఎస్ పార్టీ**
**కాంగ్రెస్ వ్యవాహరాల ఇంచార్జ్ మీనాక్షి**
**నటరాజన్, కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు మహేష్**



**చొప్పదండిగ్రంగాధర ప్రభాతవార్త,** సామజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సోనియాగాంధీ అహర్నిశలు పోరాటం చేస్తున్నారని కాంగ్రెస్ వ్యవాహ రాల మీనాక్షినటరాజన్ అన్నారు. గంగా ధరలో రెండవ విడుతా జానహిత పాద యాత్రలో భాగంగా మాట్లాడారు. ఉప్పరమల్యా గ్రామం నుండి మొదలైన పాదయాత్ర కురిక్యాల గ్రామం వద్ద ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు పూర్తికావస్తున్న సందర్భంగా స్వీట్స్ పంచారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతొ గ్రామాలలో సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర మనకోసం మన భవిష్యత్తు కోసం అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు అధికారంలో ఉంది కదా పాదయాత్ర ఎందుకు అఅంటున్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికి మీకు కందుతున్న ప్రభుత్వ సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏ రీతిన అందుతున్నాయో తెలుసుకోవడానికి వచ్చామన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కళ్ళలో ఆనందం వెళ్ళు విరుస్తుందన్నారు అన్నారు. బిఆరెస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్లు కల పదేళ్లలో ఒక్కటి కూడా నెరవేరా లేదన్నారు.. కాంగ్రెస్ ప్రజాపాలన లో నలభై లక్షల రేషన్ కార్డు లు ఇచ్చి న ఘనత రేవంత్ రెం డి ఉత్తమ్ రెడ్డి, భట్టి విక్రమార్కలది అన్నారు. కాంగ్రెస్ అధికారంలో సన్నబియ్యం ఇస్తున్నారని అన్నారు. గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి మీనాక్షి నటరాజ్ అని అన్నారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కులం పేరుట మతం పేరుట ఓట్లు దండుకొని గెలిచారన్నారు. రాహుల్ గాంధీ దొంగ ఓట్లు బయటపెట్టినరంటే కరీంనగర్ కూడా దొంగ ఓట్లు తో బండి సంజయ్ తో పాటు 8మంది గెలిచినట్లు అనుమానం గా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దన్నారు. బీసీ బిడ్డగా బండి సంజయ్ ఎం చేస్తున్నారని అన్నారు. బీసీ బిల్లు రాష్ట్రపతి ఉంటే ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వంలో, రాహుల్ గాంధీ, ఖర్గే సోనియా గాంధీ ప్రియాంక గాంధీ మాటకు కట్టుబడి ఉంటారని అన్నారు. తెలంగాణ కోసం సోనియాగాంధీ 2004లో మాటిస్తే 2014లో తెలంగాణ రాష్టం ఇచ్చిందన్నారు. ఒక మాట ఇస్తే ఎంత కష్టమైనా నష్టమేనా తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీదన్నారు. కేటీఆర్ ఎన్ని కోట్ల విదేశీ పట్టణ తెచ్చిండో చెప్పాలన్నారు. బిఆరెస్ నాలుగు ముక్కలుగా విడ పోయిందన్నారు రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు విదేశాలకు వెళ్లి కోట్ల విదేశీ రుణం 1లక్ష 78 వేల కోట్లు తెచ్చారన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు లో నిధులు దోచుకున్నారన్నారు దోచు కున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకొని మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం విజయోత్సవ సభ పెడతానన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ.మంత్రివర్యులు వెంకట స్వామి వెంకటస్వామి, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మన్ కుమార్, చొప్ప దండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శాసన సభ్యులు, కవ్వంపెల్లి సత్యనారాయణ అది శ్రీనివాస్ విజయ రమణారావు , ఎమ్మెల్సీ జీవన్ఈ రెడ్డి, కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టి అశోక్ కార్యక్రమ పర్యవేక్షలు శంకర్ నాయక్వే,ఋగోపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ములుగు జిల్లాలో సైతం రైతులకు తప్పని యూరియా తిప్పల్చు

**యూరియా కోసం రైతుల పడిగాపులు**
**సహకార సంఘాల ముందు బార్లు తీరుతున్న రైతులు**
**సరిపడ యూరియా సరఫరా చేయాలంటున్న రైతులు**
**యూరియా కొరత లేదంటున్న జిల్లా వ్యవసాయ అధికారి**



**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో సైతం రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ముందు రైతులు యూరియా కోసం బార్లు తీరినప్పటికీ యూరియా బస్తాలు లభించడం లేదని పేర్కొంటున్నారు. యూరియా బస్తాల కోసం గత వారం రోజుల నుండి రైతులు పడిగాపులు కాస్తున్నప్పటికీ యూరియా బస్తాలు దొరకక పోవడంతో తీవ్ర ఆందోళన చెందు తున్నారు. గత కొద్ది రోజులుగా ములుగు జిల్లాలో గోవిందరావుపేట పసర సహకార సంఘం, మంగపేట, ములుగు, వెంకటాపూర్, మండలం లోని లక్ష్మీదేవిపేట, తాడువాయి, పాలంపేట సహకార సంఘాల ముందు ఉదయం నుండి రైతులు చెప్పులు పెట్టి బారులు తీరి పడిగా పులుకాస్తున్నారు. కాగా రెండు రోజుల క్రితం ఒక్కొక్క సొసైటీకి ఒక లారీ చొప్పున యూరియా బస్తాలు రాగా ఆదివారం రోజు లక్ష్మీదేవి పేట, పాలంపేట, సహకార సంఘాల ముందు యూరియా బస్తాల కోసం క్యూలైన్ కట్టారు. ములుగు జిల్లాలో ఎనిమిది మండలాలలో కలిపి వరి 69,864 ఎకరాలు, మొక్కజొన్న 8511 ఎకరాలు, పత్తి 19,576 ఎకరాలు సాగు చేశారు. అయితే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పత్తి సాగు చేసే రైతులు మొక్కజొన్న సాగు వైపు మొగ్గుచూపుడంతో యూరియా వినియోగం ఎక్కువ అవుతుందని అధికారులు పేర్కొంటు న్నారు. జిల్లా పరిధిలో మల్లూరు, రామప్ప, లక్నవరం, జలాశయాలు ఉండడంతో పాటు కుంటలు చెరువులు అధికంగా ఉండడంతో 90 శాతం మంది రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరి పంట కు యూరియా వినియోగం ఎక్కువ అవుతున్నందున రైతులు యూరియా కోసం ఎగబడుతున్నారు. పిఎసిఎస్ లలో యూరియా లభించకపోవడంతో విదిలేని పరిస్థితిలో రైతులు ఫర్టిలైజర్ షాప్ ల వద్ద ఒక బస్తాకు రూ. 50 నుంచి రూ. 80 వరకు వెచ్చించి యూరియాను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికార యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియాను తీసుకువచ్చి అందజేయాలని జిల్లా రైతాంగం కోరుతున్నారు. రైతులకు సరిపడా యూరియా వస్తుంది జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రైతులకు సరిపడా యూరియా లభిస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. యూరియా బస్తాల కొరతపై



ప్రభాతవార్త ఆయనను వివరణ కోరగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానకాలం సీజన్లో గత సీజన్ కంటే 500 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా వచ్చిందని తెలిపారు. గత సంవత్సరం 10,120 మెట్రి టన్నులు రాగా ఈ సీజన్లో 10,720 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని అన్నారు. గత వారం రోజులుగా వరంగల్ లారీ అసోసియేషన్ వారి సమస్య కారణంగా ట్రాన్స్పోర్ట్ ఆగిపోవడంతో యూరియా రావడం ఆలస్యమైందని తెలిపారు. ఈ విషయంపై అక్కడి జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీసులు స్పందించి లారీ అసోసియేషన్ వారితో మాట్లా డడంతో లారీలు వస్తున్నాయని తెలిపారు. ములుగు జిల్లాకు ఇంకా యూరియా రావాల్సి ఉందని రైతులెవ్వరు కూడా ఇబ్బంది పడకుండా యూరియా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే కొంతమంది రైతులు ముందు జాగ్రత్తతో ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మొక్కజొన్న సాగు అధికంగా ఉండడంతో రైతులు యూరియా వినియోగం ఎక్కువ చేస్తున్నారని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# చొప్పదండి వార్త



## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

మల్యాల, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ చొప్పదండి నియోజకవర్గం లో ఆదివారం చేపట్టిన జనహిత పాదయాత్ర సందర్భంగా, పోలీసులు మల్యాల మండలంలోని పలువురు బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తు అదుపులోకి తీసుకున్నారు, ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, రౌతు రవి వర్మ, బుచ్చన్న మల్లారెడ్డి, నగేష్, బద్దం తిరుపతిరెడ్డి ,గడ్డం రాజేశం, మిట్టపల్లి దశరథం, దొంతరవేని శేఖర్, అరుణ్, సంఘ సత్యం తదితరులను మల్యాల పోలీస్ స్టేషన్ కి తరలించారు

## 108 లో ఈఎంటీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల, ప్రభాతవార్త

ఈ ఎన్ ఆర్ ఐ (108 ) అంబులెన్స్ లో ఈ ఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) ఉద్యోగులపత్తికి దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ ఒక ప్రకటన తెలిపారు, ఈ ఉద్యోగాలు చేయడానికి ఆసక్తిగల వారు 38 ఏళ్ల వయసులో గలవారు అర్హులనీ, అభ్యర్థులు బి ఎస్ సి ( బి జెడ్ సి), బిఎస్సి నర్సింగ్ , బీఫార్మ,, డి ఎం ఎల్ టి,/. ఎం ఎల్ టి/ ఏ ఎన్ ఎం/జి ఎన్ ఎం అర్హత కలిగిన వారు తమ పూర్తి విద్యార్హతల సర్టిఫికెట్లతో ఈనెల 26న ఎస్ వి ఎల్ ఆర్ గార్డెన్స్, విజయపురి కాలనీ ధర్మపురి రోడ్డు , జగిత్యాల ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3:00 వరకు జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఈఎంఆర్ఐ ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ తెలిపారు, మరింత సమాచారానికి 9052181743,9154248645 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు,

## జిల్లాస్థాయి యోగాసనాలలో పతకాలు సాధించిన విద్యార్థులు

మల్యాల, ప్రభాతవార్త



జిల్లాస్థాయి యోగాసనా భారత్ ఛాంపియన్షిప్ 2025 లో మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు 14 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, పాఠశాలకు చెందిన కమలని, మనోజ్ఞ, రిత్విక శ్రీ, గీతిక, శ్రీ వర్షిని, శ్రీవల్లి, సిరి చందన, హిరణమై, నేహా, హర్షిక లు బంగారు పతకాలు సాధించగా, వర్షిని మన జ్ఞ ,హర్షికలు సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు, ఈ సందర్భంగా యోగాలో తమ ప్రతిభ సాధించి పతకాల సాధించినందుకు గాను విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు

# పోడు భూములపై ఫారెస్ట్ ఆఫీసర్లకు..గిరిజనులకు మధ్య వాగ్వాదం

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలంలోని దసరా నాయక్ తండా కు చెందిన రైతులు ట్రాక్టర్లతో భూమి చదును చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు వెళ్లి మీరు చదును చేస్తుంది అటవీ ప్రాంత పరిధిలో ఉందని ట్రాక్టర్లను సీజ్ చేసి తీసుకువస్తుండగా తండా వసూలు అడ్డు తిరిగి మేము చదును చేసింది గత ప్రభుత్వం ఇచ్చిన పోడు భూములని పట్టాలు ఉన్న భూములనే చదును చేశామని అటవీ ప్రాంతాన్ని కాదని ఫారెస్ట్ పోలీస్ అధికారులతో వాగ్వాదానికి దిగారు తండా రైతులు మాట్లాడుతూ పోడు భూములకు పట్టలున్నాయని చెప్పిన వినకుండా ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు.పోడు భూముల పట్టాలు ప్రొసీడింగ్ కాపీలు ఉన్న ఫారెస్ట్ అధికారులు చూడడం లేదని ట్రాక్టర్లను సీజ్ చేస్తామని దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. చదును చేసిన మూడు ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇదిలా ఉండగా ఫారెస్టు డిప్యూటి రేంజ్ అధికారి రాఘవేందర్ మాట్లాడుతూ.. గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చింది వాస్తవేమని, కాని పట్టాలో



ఉన్న దానిలకంటే ఎక్కువ భూమి చదును చేసారని అన్నారు. ఒక వేల వారికి పట్టాలో ఉన్న దానికి కంటే ఎక్కువ చదును చేసినట్లైతే చర్యలు ఉంటాయని అన్నారు. పై అధికారులు వచ్చి పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామన్నారు.

# బహుదూరపు బాటసారిగా గ్రాడ్యుయేట్

### -భర్తతో కలిసి జీవాలను మేపుతూ కుటుంబ పోషణ

ప్రభాతవార్త కోనరావుపేట:





పేదరికంలో ఉన్న తల్లిదండ్రులకు ఎలాంటి కష్టం కలగకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ డిగ్రీ పూర్తి చేసింది. గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ఉద్యోగానికి ప్రయత్నం చేయకుండా తన కులవృత్తిని భర్తతో కలిసి కొనసాగిస్తుంది. వివరాల్లోకి వెళ్తే కోనరావుపేట మండలం మంగళ పల్లె గ్రామానికి చెందిన ధర రాజు భార్య నికిత బీకాం పూర్తి చేసింది డిగ్రీ పూర్తి చేసిన తర్వాత తల్లిదండ్రులు మంగళ పల్లె గ్రామానికి చెందిన రాజుకు ఇచ్చి పెళ్లి చేశారు. భర్త రాజు వ్యవసాయం చేస్తూ గొర్లను మేపుతూ జీవనం సాగిస్తుండగా తనకు తోడుగా డిగ్రీ చేసినప్పటికీ ఎలాంటి మోమాటం లేకుండా తనకున్న రెండు ఎకరాల వ్యవసాయంతో పాటు తమ జీవాలను మేపడానికి కోనరావుపేట మండలం తో పాటు వేములవాడ మండలానికి వెళ్లి మేపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు వారికి ఉన్న ఇద్దరు కూతుర్లతోపాటు జీవాలను మేపుతూ వచ్చిన ఆదాయంతో ఇద్దరు కూతుర్లతో పాటు జీవితాన్ని సంతోషంగా గడుపుతున్నారు. డిగ్రీ చేసి ఉద్యోగానికి ప్రయత్నం చేయకుండా వ్యవసాయంతో పాటు గొర్లను కాస్తూ పలువురికి ఈ దంపతులు ఆదర్శంగా నిర్వహిస్తున్నారు. ఆ కులవృత్తిని కాపాడుకుంటున్నాం. నికిత మంగలపల్లె. ఉద్యోగమే రావాలని చూడకుండా నా భర్తకు ఉన్న రెండెకరాల వ్యవసాయంతో పాటు జీవాలను మేపుతూ కుటుంబాన్ని పోషిస్తూ సంతోషంగా గడుపుతున్నాం. అందరం ఉద్యోగాలు కావాలంటే ప్రభుత్వం ఎక్కడినుండి తెస్తుంది మన కాళ్ళ మీద మనమే నిలబడలని ఉద్దేశంతో మా కులవృత్తిని కొనసాగిస్తున్నాం చేసే వృత్తిలో మాకు సంతోషంగా ఉంది.

## మూడపల్లి లో వాహనాల తనిఖీలు

చందుర్తి ఆగస్టు 24 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఆదివారం ఎస్సై జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు, సందర్భంగా ఎస్ ఐ, రమేష్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదన్నారు, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు,

## ఇసుక లారీ ఢీకొని , పాడి గేదె మృతి

### -లారీని అదుపులో తీసుకున్న పసర ఎస్. ఐ.

గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలో లారీ ఆఫీస్ సమీపంలో, ఆదివారం ఇసుక లారీ ఢీకొని పాడి గేద అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన గోవిందరావుపేట గ్రామానికి చెందిన బొంగులూరి సంజీవ్, పాడి గేదని గ్రామస్తులు గుర్తించారు. పసర వైపు వెళ్లే , లారీ అతివేగంతో వచ్చి పాడి గేదెను తాకటంతో, బలమైన గాయం అయ్యి కుప్పకూలిపోవడంతో, అటువైపు వెళుతున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు

## ఘనంగా ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ విస్తృత స్వయం సేవకుల సమ్మేళనం

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వేములవాడ ఖండ విస్తృత స్వయం



సేవకుల సమ్మేళనం ఆదివారం వేములవాడ పట్టణంలో ఆర్య వైశ్య సత్రం వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ దురిశెట్టి నిరంజన్ చారీ హాజరయ్యారు. ఈ సమ్మేళనంకి ప్రధాన వక్తగా కరీంనగర్ విభాగ్ సహ కార్యవాహ రాజన్న హాజరయి సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చేయబోతున్న కార్యక్రమాలు, ఉత్సవాల గురించి అలాగే ఒక కార్యకర్తగా సమాజ సంక్షేమం కోసం, శక్తివంతమైన, సమాజ నిర్మాణం కోసం చేయాల్సిన కార్యక్రమాల గురించి స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ వివిధ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు.

# వేములవాడ వార్త

## ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రభాతవార్త-కొనరావుపేట:



కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ జరిగింది.అన్ని కమ్యూనిటీ ల ప్రజలు వేడుకలో భాగస్వామ్యం అయ్యారు.ఎక్కడెక్కడో ఉంటున్న ప్రజలు స్వగ్రామం కోలనూర్ కు తరలివచ్చి పోచమ్మ తల్లి కి బోనం సమర్పించారు.ఊరు ఊరంతా బోనమై అమ్మ వారి సందర్శనకు వచ్చిందా అన్నట్టు వేడుకగా బోనాల ఊరేగింపు జరిగింది. గ్రామంలోని అన్ని కులాలకు చెందిన మహిళలు అమ్మవారికి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో పోచమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులు సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ పుట్ట రవి

రుద్రంగి ప్రభాత వార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచుతామని మాట ఇచ్చినిలబెట్టుకోలేదు కాబట్టి పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన వేములవాడకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిసు స్నన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ పుట్ట రవి అన్నారు. ఆదివారం రుద్రంగి మండలంలో మండల ఎమ్మార్పీఎస్అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాదిగ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ల దారులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల, బీడీ కార్మికులతో నాయకులుసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్‌దారుల పెన్షన్ 2000 నుంచి 4000లు వికలాంగులకు 4000 నుంచి 6000లు కండరాల క్షీణించిన వారికి 15000ల రూపాయలు పెంచి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేకుంటే ఈ రాష్ట్రంలో ఉన్న 45 లక్షల పెన్షన్‌దారులు ప్రభుత్వంపై తిరుగుబాటు చెయ్యడం జరుగు తుందని హెచ్చరించారు. అలాగే పెన్షన్ దారుఇబ్బందుల గురించి ప్రతిపక్షాలు అధికార పార్టీలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన వేములవాడకు పద్మశ్రీ మంద కృష్ణాదిగ వస్తున్న సందర్భంగా చేయూత పెన్షన్ దారులు సన్నాహక సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్‌నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి,మండల నాయకులు బడుగు సంజీవ్, విహెచ్పీఎస్ మండల నాయకులు బోయిని నర్సయ్య, గంగవ్వ, రమ్య, లక్మ, బేగం బై తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కారుణ్య నియామకాలను రద్దు చేసేందుకు కుట్ర

♦ అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను మెడికల్ బోర్డుకు పిలిచి మెడికల్ ఇన్వాల్విడేషన్ చేయాలి
♦ కారుణ్య నియామకాలను కొనసాగించాలి
♦ గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వైవి.రావు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో కారుణ్య నియామకాలను రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం కలిసి కుట్రలు చేస్తున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉపప్రధాన కార్యదర్శి వైవి.రావు ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గంతో కలిసి తిప్పి కొట్టేందుకు గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఆదివారం సెంటినరీ కాలనీలోని కేవీఎల్.మహేంద్ర భవన్‌లో ఆయన ఇటీవల జరిగిన మెడికల్ బోర్డు లో పిట్ ఫర్ సేం జాబ్ కు చెందిన బాధిత కార్మికుల కుటుంబాలతో కలిసి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో జ్యూలై 30,31 తేదీల్లో జరిగిన హయ్యర్ రెఫరల్ మెడికల్ బోర్డు లో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను అన్ ఫిట్ చేయాల్సి ఉండగా, ఫిట్ ఫర్ సేం జాబ్ అని ఫిట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు మెడికల్ బోర్డుకు 54 మంది హాజరు కాగా అందులో కేవలం ఐదుగురిని మాత్రమే అన్ ఫిట్ చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. గత తొమ్మిది నెలల నుంచి వారు అనారోగ్యంతో విధులు నిర్వహించకుండా,వేతనాలు నష్టపోయారని,పైగా వీరంతా రెండు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారని,వీరిని అన్ ఫిట్ చేసి వారి పిల్లలకు కారుణ్యం కింద డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, అది కాకుండా ఫిట్ ఫర్ సేం జాబ్ పేరుతో వారిని ఫిట్ చేసి వారికి అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. సింగరేణిలో కారుణ్య నియామకాలను రద్దు చేసే విధంగా రాష్ట్రప్రభుత్వం,యాజమాన్యం కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. దీనిని ఎఐటియుసితోపాటు మిగతా సంఘాలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కును రద్దు చేస్తే ఎఐటియుసి ఊరుకోదని, అవసరమైతే సింగరేణిలో కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. యాజమాన్యం వారికి వెంటనే తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించి అనారోగ్యంతో బాధ పడుతున్న కార్మికులను, విధులు నిర్వహించలేని వారిని మెడికల్ ఇన్వాల్విడేషన్ చేయాలని ఎఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు. లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జూపాక రాంచందర్‌తో పాటు బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించాలి : డిపిఓ వీరబుచ్చయ్య

రామగిరి,ప్రభాతవార్త:

గ్రామంలో ప్రతిరోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్డు కు తరలించాలని డీపీవో వీరబుచ్చయ్య అన్నారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్డును డీపీఓ తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని,సేకరించిన చెత్తను సెగ్రిగేషన్‌కు తరలించి కంపోస్ట్ ఎరువును తయారు చేయాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్డులో నీరు నిల్వ ఉండకుండా, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి నెల గ్రామ పంచాయతీ విద్యుత్‌చార్జీలు చెల్లించాలని,గ్రామపంచాయతీ సిబ్బందికి సకాలంలో జీతాలు ఇవ్వాలన్నారు.గ్రామంలో మంచినీటి లీకేజీ ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు.ముఖ్యంగా మంచినీటి ట్యాంకులను తప్పకుండా శుభ్రంచేయించాలని సూచించారు.





గ్రామస్తుల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉమేష్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, కారోబార్ సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని జెండా చౌరస్తా వద్ద గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో పొలాల అమావాస్యలో భాగంగా 26వ మాసంని పురస్కరించుకుని శనివారం అన్నదానం చేశారు. దాతలు కాసనగొట్టు శశిరేఖ చంద్రయ్య, పూజ విజయ్ కుమార్‌ల సహకారంతో ఈ అన్నదానం చేశారు. గత 25 నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్ తెలిపారు. కార్యక్రమంలో గాయత్రి సేవా సమితి సభ్యులు రావికంటి రాజు, చిట్టిమల్ల రవి, పైడా నరేందర్, కటకం సత్యనారాయణ, నాగమల్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, సంకీస ఆంజనేయులు, కముటల గురుచరణం తదితరులున్నారు.

## ముందస్తు అరెస్టులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, ఆదివాసీల జీవించే హక్కు హరించకూడదని వరంగల్ బహిరంగ సభకు తరలివెళ్తారని ప్రజా సంఘాల నాయకులు ముడిమడుగుల మల్లన్న, వినోద్, రత్నకుమార్ బియ్యాల స్వామిలను శనివారం రాత్రి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజల హక్కులకోసం పోరాడితే పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. 2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని చెబుతూ కేంద్ర ప్రభుత్వం అమాయకపు ఆదివాసీలను చంపడం దారుణమన్నారు. శాంతియుత చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. పేదరికం లేని సమాజాన్ని సాధించడం కోసం, ప్రజల హక్కులు, ఆదివాసీల కోసం ప్రశ్నించిన ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.

# మంథని వార్త



## రామగిరి ఖిల్లా పర్యటించిన డిపిఓ

రామగిరి ,ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అతి ప్రసిద్ధిగాంచిన రామగిరి ఖిల్లా ను పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆదివారం పర్యటించారు. ఆయన ఖిల పై ఏడు దర్వాజాలు, ఫసరుబాయి, అశ్వాశాల, ఫిరంగిలు, తోపాటు వాటిని పరిశీలించారు.అనంతరం సీతారాములు సేద తీర్చిన ప్రదేశంలో రాములవారిని దర్శించుకోవడం జరిగిందని వీరబుచ్చయ్య తెలిపారు.రామగిరి ఖిల్లా పై ఆహ్లాదకరంగా ఉందని, చూడ ముచ్చటగా ఉందని పేర్కొన్నారు. ఇది పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం చేసేందుకు ముందుకు వచ్చిందని దీనిలో భాగంగా తన వంతుగా కూడా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తాము 13 కిలోమీటర్ల పాటు రామగిరి కిలపై వివిధ సుందరమైన ప్రదేశాలను చూడడం జరిగిందని తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట సత్యనారాయణ, అజయ్ కుమార్, మనోహార్ రెడ్డి ,కొండల్ రెడ్డి ,మహేష్ కుమార్, అశోక్ ,ప్రమోద్ ,సంతోష్ లు ఉన్నారు.

## ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు మంథని డిపో నుండి టూర్ ప్యాకేజీ

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు మంథని డిపో నుండి ప్రాంతాలకు టూర్ ప్యాకేజీ లను తయారు చేసినట్లు డి ఎం శ్రావణ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా మంథని ఆర్టీసీ డిపో నుండి అహోబిలం, శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయం దర్శనానికి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీ బస్సు ఈనెల 31 న సాయంత్రం 4 గంటలకు మంథని నుండి బయలుదేరి 1 వ తేదీన శ్రీశైలం దర్శనం చేసుకొని అక్కడి నుండి తిరుగు మార్గంలో అహోబిలం దర్శనం చేసుకొని నేరుగా బయలుదేరి 2 తేదీ ఉదయం 8 గంటల వరకు మంథని కి చేరుకుంటుందన్నారు.ఇట్టి ప్రయాణానికి గాను బస్ చార్జీలు పెద్దలకు రూ. 2500, పిల్లలకు రూ. 1800 గా నిర్ణయించినట్లు డి ఎం తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. టికెట్ బుకింగ్ వివరాల కొరకు 9959225923, 9948671514 నెంబర్ లో సంప్రదించాలని ఆయన

## శ్రీ కోదండ రామాలయంలో శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

కేంద్రంలోని ధరూర్ క్యాంపు శ్రీ కోదండ రామాలయంలో గత పది రోజులుగా ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతులు ముగింపు ఉత్సవం ఎంతో ఘనంగా జరిగింది. గాయత్రి పరివార్ నిర్వాహకులు శ్రీ వేముల రాంరెడ్డి గారు భగవద్గీత శ్లోకాలను వాటి తాత్పర్యాలను హృదయాలకు హత్తుకునేలా చెబుతున్న తీరు శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. భగవద్గీత శిక్షణ తరగతుల తో పాటు రామ్ రెడ్డి గారు మరెన్నో విషయాలను ఈ శిక్షణ తరగతులలో కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈనాటి కార్యక్రమంలో ఆచార్యులు వేముల రాంరెడ్డి 17వ అధ్యాయం లోని శ్రద్ధా త్రయ విభాగం గురించి చెబుతుంటే, రోతలు మంత్ర ముగ్దులయి వినడం కనిపించింది. ఈ నాటి కార్య క్రమం లో పూట్కూరి మాధవ రెడ్డి, బోయినపల్లి భరతే శ్వరరావు, ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి, కొండపల్లి హరిప్రియ, ఒరుగొండ సునీల, ఏడ పెల్లి దేవారెడ్డి,తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

## -మల్యాల సిఐ నీలం రవి

పెగడపల్లి, ప్రభాతవార్త:
శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని మల్యాల సిఐ నీలం రవి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వహకులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నీలం రవి మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. గణేష్ మండపాలు నిర్వహించేవారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వివరాల ఆధారంగా ఆన్లైన్ చేసి విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేస్తామన్నారు. నిమజ్జన సమయంలో ఏలాంటి అవాంతరాలు జరగకుండా శోభాయాత్ర సాఫీగా సాగేలా నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని నిరంతరం నిఘా ఉంటుందన్నారు.



ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పోలీస్ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డి మరణం

# సీపిఐ పార్టీకి తీరని లోటు

## -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్

పెగడపల్లి, ప్రభాతవార్త:



సిపిఐ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. పెగడపల్లి మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సుధాకర్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శనిగారపు ప్రవీణ్. ,మండల సహాయ కార్యదర్శి రాచర్ల సురేష్. నాయకులు జుట్టు శేఖర్, మ్యాక చంద్రయ్య, మల్లారపు అంజయ్య, కొత్తూరి చంద్రశేఖర్, గుడివందుల అరుణ్ కుమార్, మల్లారపు సురేష్, దుమాల రమేష్, మల్యాల అంజయ్య, దీకొండ రవి, ఈరెల్లి రాయమల్లు, ఆవుల కనకయ్య, గుడివందుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

బీర్పూర్-ప్రభాతవార్త:



తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తపస్ బీర్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బీర్పూర్ మండల తాహసిల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వినతిపత్రం అందజేస్తూ ప్రాతినిధ్యం చేయడం జరిగింది అని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల రాజశేఖర్ తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గుడిసె పూర్ణచందర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి చంద్రశేఖర్, మేన రమాదేవి జిల్లా బాధ్యులు గంప కిరణ్ కుమార్, చుక్క కిరణ్ కుమార్ మే0డే మోనిక, వైష్ణవి, మోహిని తపస్ కార్యవర్గ సభ్యులు మధుకర్, సిరి చందన, నాగరాణి, అనిల్,సుమన్ ,ప్రవీణ్,స్వరూప,శిరీష, ప్రశాంత్, జనార్దన్ యాదవ్, సూర్య ప్రకాష్, సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అనారోగ్యంతో చికిత్స పొందుతూ కుటుంబ పెద్ద కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామస్తులు. గంగదేవి పల్లె గ్రామానికి చెందిన బోయపోతు నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మండలంలోని గంగదేపల్లి ,రాఘవపట్నం గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు అందించిన ఆర్థిక సహాయం 70 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు, ఇరు గ్రామాల ప్రజలకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవపట్నం, గంగదేవిపల్లె ప్రజా ప్రతినిధులు, నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, వెల్ఫేర్ కమిషనర్ .. డి. శ్రీనివాసులు రాక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, వెల్ఫేర్ కమిషనర్ .. డి. శ్రీనివాసులు జగిత్యాలకు సోమవారం రోజున రానున్నారు. బీడీ కార్మికులకు ఉద్దేశించి బీడీ కార్మికుల పిల్లల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 2025 26 సంవత్సరం గాను ప్రోత్సాహక ఉపకార వేతనం జిల్లా వ్యాప్తంగా బీడీ కార్మికుల పిల్లలు దాదాపు పదివేల విద్యార్థులను ఉద్దేశించి దరఖాస్తు చేసుకొని విధానము పై అవగాహన కల్పించడానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేటలో ఉదయం 10 గంటలకు ఆన్లైన్ సర్వీస్ ద్వారా మినిమం 30 రూపాయలతో బీడీ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకొనుట సెంటర్ ఏర్పాటు చేసి పిల్లలకు రిజిస్ట్రేషన్ చేయిస్తూన్నారు. విద్యార్థులు తీసుకు రావలసిన డాక్యుమెంట్స్ విద్యార్థి స్టడీ సర్టిఫికెట్/ ప్రోగ్రెస్ కార్డ్.. విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్ విద్యార్థి ఫోటో విద్యార్థి ఆధార్ కార్డు విద్యార్థి ఫాదర్ ఆదాయం సర్టిఫికెట్ లేటెస్ట్ బీడి కంపెనీ పిఎఫ్ గుర్తింపు కార్డు .ఒకటో తరగతి నుండి నాలుగో తరగతి 1000 రూపాయలు, ఐదవ తరగతి నుండి 8వ తరగతి 1500, 9వ,, 10 తరగతి 2000 రూపాయలు ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం కు 3000 రూపాయలు. డిగ్రీ,ఐటిఐ ,పాలిటెక్నిక్ ,అగ్రికల్చర్ బీఎస్సీ 6వేల రూపాయలు. బి.టెక్, ఎంబిబిఎస్ ,ఎంబీఏ వారికి 25 వేల రూపాయలు. ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారు డాక్టర్ శ్రీకాంత్ .జె, మెడికల్ ఆఫీసర్, బీడీ కార్మిక దవాఖాన జగిత్యాల వారు ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి కే రాము, జిల్లా కార్మిక కమిషనర్ సురేందర్ కుమార్ , ప్రైవేట్ స్కూలు యజమానియాలు ,బీడీ కంపెనీ మేనేజర్స్, బీడీ కార్మికుల నాయకులు, బీడీ కంపెనీ ఏజెంట్లు, బీడీ కార్మికులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇట్టి కార్యక్రమం పర్యవేక్షణలో డాక్టర్ శ్రీకాంత్ మెడికల్ ఆఫీసర్ జగిత్యాల, డాక్టర్ మధుకర్ మెడికల్ ఆఫీసర్ , కోరుట్ల, ఫార్మసి ఆఫీసర్ శ్రీనివాస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తిరుపతి పురానిపేట్ హై స్కూల్ జగిత్యాల ఏర్పాట్లు చేసినారు.

# ధర్మపురి వార్త

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త:



భాద్రపద మాసం శుద్ధ పాడ్యమి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాలను క్యూ లైన్ల ద్వారా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కనిపించింది.

## చిన్నయ్య దేవుని పునః ప్రతిష్ట మహోత్సవాలు



గొల్లపల్లి, ప్రభాతవార్త :
వర్షాల సమృద్ధిగా తులసి పాడిపంటలు పండి ప్రజలంతా బాగుండాలని కోరుకుంటూ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో చిన్నయ్య దేవుని పునః ప్రతిష్ట మహోత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాల క్రితం చిన్నయ్య దేవుని ప్రతిష్ట నిర్వహించారు. గజాలు శిథిలమవడం వర్షాలు సమృద్ధిగా కురువక పోవటంతో గ్రామ ప్రజలు కట్టే తో తయారు చేసిన కొత్త గజాలను వడ్రంగి వారి గృహం నుండి గ్రామ ప్రజలంతా డబ్బు చప్పులతో ఎదుర్కొని మహిళల మంగళారతులతో గ్రామస్తులు ఆదివారం గోండు పూజారుల చే చిన్నయ్య దేవుని పునః ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని మహిళలు గ్రామస్తులు కోరుకున్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటిసి ఔదార్యం



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:
తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ముద్రకోలా లోకేష్ అనే యువకుడు గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున మృతి చెందగా నిరుపేద అయిన లోకేష్ కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ జెడ్పీటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి సాయం అందించి అండగా నిలిచిన మాజీ జెడ్పీటిసి మంజుల లింగా రెడ్డి లకు లోకేష్ కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు..

# 54 ఏళ్లుగా ఎదురుచూస్తోన్న రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణకు శ్రీకారం

- వేములవాడ ఆలయ అభివృద్ధి రోడ్డు విస్తరణతోనే ప్రారంభం
- వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం
- ఆలయ నిర్మాణంపై సిఎం ప్రత్యేక శ్రద్ధ
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రూ.6.45కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణ వాసులు, రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల భక్తులు, ప్రజలు 54 ఏళ్లుగా ఎదురు చూస్తున్న వేములవాడ మూలవాగు నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మూలవాగు నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులకు రూ.6.50కోట్లతో శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ ప్రధాన రహదారి నిర్మాణంతో శ్రీకారం చుట్టామని తెలిపారు. 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మిస్తామని ఇచ్చిన హామీ నేడు అమలులోకి తీసుకువచ్చామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కోడెని కట్టేసే ఆనవాయితీ రాజన్న ఆలయంలో ఉందని, సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి మాసంలోనే విటిడిఏ సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ పోయిన రూ.20కోట్ల నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని గుర్తు చేశారు. రోడ్డు వెడల్పు సమయంలో కొందరు నాయకులు వచ్చి అటు ఇటు నడిచి పనులు ఎప్పుడు





ప్రారంభం చేస్తారో చెప్పాలని ప్రకటనలు చేశారని, ఏది ఎప్పుడు చేయాలో తమకు తెలుసునని స్పష్టం చేశారు. 2014కు ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో... ప్రస్తుం కూడా అలానే ఉందని, తాము ఎప్పుడు కూడా రాజన్న ఆలయానికి నిధులు కేటాయిస్తామని చెప్పలేదని గుర్తు చేశారు. వేములవాడ పట్టణం, రాజన్న ఆలయం రెండు కళ్లుగా అభివృద్ధి చేస్తామని, వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఆలయ అభివృద్ధిలో శృంగేరి పీఠాధిపతులు, వేములవాడ ప్రజలు, వాస్తు పండితులు, ప్రముఖుల ఆలోచనలు, సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయిన నమూనాలు త్వరలోనే రానున్నాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు శ్రీఘ్రదర్శనం కలిగేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో రాధాబాయి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులున్నారు.

## త్వరలోనే తగినంత యూరియా అందుబాటులోకి : ఏడిఏ సునీత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ డివిజన్ లోని అన్ని మండలాలకు త్వరలోనే తగినంత యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు గుండా సునీత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఇప్పటికే యూరియా బస్తాలను కొనుగోలు చేసిన రైతులు మళ్లీ కొనుగోలు చేయడానికి రావద్దని ఆమె కోరారు. ఇప్పటి వరకు తీసుకోని రైతులకు మాత్రమే తదుపరి వచ్చు యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకు ఏ రైతులు యూరియా బస్తాలను కొనుగోలు చేశారు, ఎక్కడ కొనుగోలు చేశారు, ఎన్ని బస్తాలను కొనుగోలు చేశారు అన్న పూర్తి వివరాలను తయారు చేసుకోవడం జరిగిందని అన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు, వ్యవసాయ శాఖకు సహకరించాలని ఆమె అన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి

వీణవంక, ప్రభాత వార్త:



పంచాయితీ కార్మికుల పెండింగ్ జీతాలు పెంచాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ వీణవంక మండల 5వ మహాసభ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వారికి ఉద్యోగ భద్రత తో కనీస వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందించాలని, ప్రమాద బీమా సదుపాయం 15 లక్షల ఇన్సూరెన్స్ చేయాలని, గ్రీన్ ఛానెల్ ద్వారా ప్రభుత్వ మే నేరుగా పంచాయితీ కార్మికుల ఖాతాలలో వేతనాలు చెల్లించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తు పోరాటాల కోసం, మండల స్థాయిలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ, అవసరమైతే రానున్న రోజుల్లో మరో సమ్మె పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో కొమురయ్య, కండె సదయ్య, వెంకటేష్, కిషన్ రావు పాల్గొన్నారు. .

# ఆయిల్ పామ్ సాగుతో ఆర్థిక లాభాలు ఎన్నో

-ఆయిల్ ఫామ్ పంట సాగుకు ఆసక్తి చూపుతున్న జిల్లా రైతులు

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త:



మార్కెటింగ్, కోతులు, కూలీల ఇబ్బందులు లేని ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం జిల్లాలో క్రమంగా పెరుగు తున్నది. పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు, మద్దతు అం దిస్తూ భరోసా ఇస్తున్నది. అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం సమకూరు తున్నది. జిల్లాలోని పలు మండలాల్లో పంట చేతికి రావడంతో రైతుల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతున్నది. దేశంపై దిగుమతుల భారం తగ్గి.. నూనె గింజల సాగులో స్వయం సమృద్ధి సాకారమవుతున్నది.ప్రపంచంలో అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలలో ఆయిల్ పామ్ పంట ఒకటి. మన దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో పామ్ ఆయిల్ సాగు బాగా తక్కువ ఉంది. దీంతో మలేషియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశం ముడి చమురు (పెట్రోల్, డీజిల్) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్ పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్ని దిగుమతి చేసుకుంటుంది. వంట నూనెల్లో దీని వాటా ఎక్కువగానే ఉంటుంది. గత 100 ఏండ్ల నుంచి దేశం వంట నూనె డిమాండ్ లో దిగుమతి భారీగానే చేసుకుంటూనే ఉంది.

### 4వ సంవత్సరం నుంచి దిగుబడి..

.ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. 4 నుంచి 6వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుంది. 7వ సంవత్సరం నుంచి 10నుంచి 15 టన్నులు దిగుబడి వస్తుంది. ప్రీయునిక్ కంపెనీ వారు పంట గెలలు కొనుగోలు చేస్తారు. బంగారు పంట మీద ఎక్కువగా శ్రద్ధ..ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బంగారు పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీపై అందిస్తున్నాయి. ఆయిల్ పామ్ పంట సాగు నిర్వహణ చాలా సులువు. చీడ, పీడల, కోతులు, ఇతర అటవీ జంతువుల బెడద ఉండదు. ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు, సలహాల మేరకు పంట సాగు చేస్తే అధిక దిగుబడి, ఆదాయం సొంతం చేసుకోవచ్చు. జిల్లాలో పట్టా భూములు ఉన్న రైతులు అర్హులు. ఒక ఎకరం నుంచి ఎన్ని ఎకరాల్లో అయినా సాగు చేసే వారికి సబ్సిడీ అందుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలకు 100 శాతం సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసీలకు చెందిన రైతులకు 80 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటుతారు. ఒక్కో మొక్క విలువ మార్కెట్లో రూ.200 ఉండగా, రైతులందరికీ 90 శాతం సబ్సిడీ వర్తింపజేస్తూ కేవలం రూ.20కే అందజేస్తారు. మొక్కలు, డ్రిప్, ఇతర సహాయం అన్ని కలిపి ఒక ఎకరానికి ప్రభుత్వం రూ. 52 వేల వరకు సబ్సిడీ నాలుగు ఏండ్లపాటు అందజేస్తుంది.

### అంతర పంటలతో అదనపు ఆదాయం..

ఆయిల్ పామ్ పంట దిగుబడి మూడో ఏడాది గడిచిన తరువాత మొదలు అవుతుంది. రైతులకు ఆయిల్ పామ్ లో అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుంది. వరి, చెరుకు మినహా అన్ని కూరగాయలు, ఇతర మొక్కలు సాగు చేసుకోవచ్చు.

### లక్ష్యం దిశగా అడుగులు.

జిల్లాలో 202526 ఆర్థిక సంవత్సరానికి 2 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 1160 ఎకరాల గల 331 రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపించారు. 120 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగింది. మిగితా రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మొత్తం ఇప్పటిదాకా 2300 ఎకరాలకు పైగా సాగులో ఉంది.టన్ను రూ.18 వేలకు పైగా ధర 2022 సంవత్సరంలో బోయినపల్లి, ఇల్లంతకుంట, ముస్తాబాద్, వీర్నపల్లి, తంగళ్లపల్లి మండలాల్లో 292 మంది రైతులు 978 ఎకరాలలో ఆయిల్ పామ్ వేయగా, ఈ ఏడాది 450 టన్నుల వరకు దిగుబడి రానున్నదని అంచనా. ఇప్పటిదాకా 16 టన్నుల వరకు పంటను కోసి, పరిశ్రమకు తరలించారు. ఒక్కో టన్నుకు 18,052 రూపాయలకు పైగా ధర లభించింది. కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ ఉత్పత్తులు సేకరిస్తారు. వారం రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. ఖచ్చితమైన మార్కెటింగ్ ఉన్న పంట, దళారీలు ఉండరు.

రైతులు ఆయిల్పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పొందాలి ఆసక్తి ఉన్న రైతులు తమ సమీపంలోని ఉద్యానవన శాఖ అధికారులు వీ గోవర్ధన్ , ఉద్యాన అధికారి ( సిరిసిల్ల డివిజన్) 89777 14049, సీ హెచ్ లోకేష్, ఉద్యాన అధికారి (వేములవాడ డివిజన్) 89777 14048, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బందిని సంప్రదించాలి.

### నాలుగు ఎకరాల్లో వేసిన

-లెంకల చంద్రశేఖర్ రెడ్డి, మర్లపేట, బోయినపల్లి మండలం



ఆయిల్ పామ్ సాగు గురించి అధికారులు చెబితే నాలుగు ఎకరాల్లో వేసిన. సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవు. నిర్వహణ చాలా సులువు. చీడ పీడల బాధ లేదు. అధికారుల సూచనల మేరకు సాగు చేసాను. మంచి దిగుబడి తో రూ.50 వేల వరకు ఆదాయం వచ్చింది..

### ఐదు ఎకరాల్లో సాగు చేశాను

-చంద విజయకుమార్, తెర్లుమద్ది, ముస్తాబాద్ మండలం



నేను ఐదు ఎకరాల్లో పంట సాగు చేసాను యాజమాన్య పద్దతులు పాటించాను. మూడు కోతల్లో కలిపి మూడువేల కిలోల వరకు వరకు దిగుబడి వచ్చింది. దాదాపు రూ. 50 వేలకు పైగా ఆదాయం సమకూరింది. నాలుగో సంవత్సరం నుంచి ప్రతి నెలా ఆదాయం వస్తుంది.

### ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలి

-సందీప్ కుమార్ ఝా, కలెక్టర్



ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. అందరూ వేసే పంటలు కాకుండా దీనిని వేస్తే నాలుగో సంవత్సరం నుంచి 30 ఏండ్లపాటు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని, యాజమాన్య పద్దతులు పాటించి అధిక దిగుబడి పొందాలి.